యూనిట్ 1

# 1. బడి



1. గణగణ గణగణ
   గణగణ మనుచును
   పిలిచెను బడిగంటా, ఆహా,
   పిలిచెను బడిగంట!
2. వడివడి వడివడి
   అడుగులువేయుచు
   వేగమె రారండి, మీరు
   వేగమె రారండి!
3. బడిలో అడుగిడి
   అలజడి చేయక
   పలకలు పట్టండి, మీరు
   పలకలు పట్టండి!
4. పలకలమీదను
   బలపముతోను
   చకచక రాయండి, మీరు
   చకచక రాయండి!
5. గణగణ గణగణ
   గణగణ మనుచును
   మోగెను బడిగంట, తిరిగి
   మోగెను బడిగంట!
6. వడివడి వడివడి
   అడుగులు వేయుచు
   వేగమె పోపొండి, ఇండ్లకు
   వేగమె పోపొండి.



**రచన : న్యాయపతి రాఘవరావు**

**మూలం : బడిగంటలు,** బాలగేయాలు

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ



# ఇవి చేయండి



## I వినండి - మాట్లాడండి




(అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి. అభినయం చేయండి.

(ఆ) బడిలో మీరేమి చేస్తారు? ఏ కార్యక్రమాలు నిర్వహిస్తారు?

(ఇ) మీ బడిలో మీకు నచ్చినవి ఏమిటి?


## II చదవండి



(అ) కింది పదాలను గేయంలో గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| గణగణ | వడివడి | చకచక | పలకలు |
| అలజడి | బడిగంట | అడుగులు | బలపం |

(ఆ) కింది బొమ్మలను గురించి మాట్లాడండి. పదాలను చదవండి. అక్షరాలు చెప్పండి.

| | | | | |
|---|---|---|---|---|
|  |  |  |  |  |
| పలక | గంట | బలపం | ఆట | ఈల |
| ప ల క | గం ట | బ ల పం | ఆ ట | ఈ ల |

(ఇ) పై అక్షరాలను కింది వర్ణమాలలో గుర్తించండి. "◯" చుట్టండి.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ
ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః
క ఖ గ ఘ ఙ
చ ౘ ఛ జ ౙ ఝ ఞ
ట ఠ డ ఢ ణ
త థ ద ధ న
ప ఫ బ భ మ
య ర ఱ ల ళ వ శ ష స హ

© SCERT not to be republished

**(ఈ) కింది పదాలను చదవండి. వాటితో ఏర్పడే వాక్యాలు చెప్పండి.**

| | | | | |
|---|---|---|---|---|
| ఈక | కలప | బంక | పటం | కలకల |
| ఈల | పలక | లంక | బలం | గబగబ |
| ఈగ | కలక | గంప | బలపం | టపటప |
| ఆట | గంట | గంగ | పంపకం | పకపక |

ఉదా : గంగ, పలకమీద బలపంతో రాసింది.

## III రాయండి




**(అ) బొమ్మను చూసి సరైన పదాలను ఖాళీలలో రాయండి.**

1. గంగ చేతిలో  ఉంది.

   గంగ చేతిలో ______________ ఉంది.

2. గంగ చేతిమీద  వాలింది.

   గంగ చేతిమీద ______________ వాలింది.

3. కమలకు నెమలి  దొరికింది.

   కమలకు నెమలి ______________ దొరికింది.

**(ఆ) కింది అక్షరాలను చదవండి. వాటితో ఏర్పడే పదాలను గీతలలో అందంగా రాయండి.**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ప | బ | గ | ఆ | క | ఈ | ట | ం | ల |

ఉదా: ఈక ________ ________ ________

________ ________ ________ ________

________ ________ ________ ________

©SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) పలక, గంట బొమ్మలను గీయండి. వాటి పేర్లు రాయండి.

(ఆ) కింది గేయాన్ని పొడిగించి చెప్పండి.



ఇదే ఇదే మా బడి.

ఇదే మా చదువుల గుడి

ఆటలు పాటలు నేర్చేస్తాం

చక్కగ చదువులు . . . . . .

. . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . .

© SCERT not to be republished


## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) బడికి సంబంధించిన పదాలను చెప్పండి. వీటిని తెలుగులో, ఇంగ్లీషులో, హిందీలో, ఇతర భాషలలో ఏమంటారో చెప్పండి. వాటికి సంబంధించిన చిత్రాలను సేకరించి చార్టులో అతికించండి. ప్రదర్శించండి.

యూనిట్ 1

# 2. మా ఇల్లు



వస్తారా మా ఇంటికి మీరు
ఇస్తా ఎన్నో బొమ్మలు మీకు
వేపచెట్టుపై కోకిల ఉంది
కమ్మని పాటలు పాడుతుంది
జామచెట్టుపై ఒక ఉడతుంది
పైకీ కిందికి పరుగెడుతుంది
ఇంటిచూరులో పిచ్చుకలున్నాయ్
కిచకిచమంటూ తుర్రుమంటాయ్

టామీ, జానీ కుక్కపిల్లలూ
జట్టుకడితే వదలవు మిమ్ము
చిట్టీ కిట్టీ పిల్లులండీ
చెప్పలేని అల్లరండీ
బుజ్జీ బుజ్జీ కుందేళ్లూ
బుద్ధిగ తిరిగే నేస్తాలు
మామిడి చెట్టుకు ఊయల ఉంది
ఊగుతు పాడుదాం రారండీ

– కె. సభా

బాల గేయాలు, ఓరియంట్ లాఙ్మన్

© SCERT not to be republished



# ఇవి చేయండి



## I వినండి – మాట్లాడండి



(అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి.

(ఆ) పాఠం చిత్రాన్ని చూడండి. చిత్రంలో ఏమేమి ఉన్నాయి? చిత్రంలో ఎవరెవరు ఏమేమి చేస్తున్నారు?

(ఇ) మీ ఇంట్లో ఎవరెవరు ఉన్నారు? ఏమేమి చేస్తారు?





## II చదవండి



(అ) కింది పదాలను గేయంలో గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| బొమ్మలు | పాటలు | పిచ్చుక | కిచకిచ |
| చిట్టీ కిట్టీ | బుజ్జీ బుజ్జీ | ఊయల | కుక్కపిల్ల |

(ఆ) కింది బొమ్మలను గురించి మాట్లాడండి. పదాలను చదవండి. అక్షరాలు చెప్పండి.

| | | | | |
|---|---|---|---|---|
|  |  |  |  |  |
| జడ | మంచం | దండ | ఊయల | ఓడ |
| జ డ | మం చం | దం డ | ఊ య ల | ఓ డ |

(ఇ) పై అక్షరాలను, ముందు పాఠంలో మీరు నేర్చుకున్న అక్షరాలను కింది వర్ణమాలలో గుర్తించండి. "◯" చుట్టండి.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ
ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః
క ఖ గ ఘ ఙ
చ ౘ ఛ జ ౙ ఝ ఞ
ట ఠ డ ఢ ణ
త థ ద ధ న
ప ఫ బ భ మ
య ర ఱ ల ళ వ శ ష స హ

© SCERT not to be republished

**(ఈ) కింది పదాలను ధారాళంగా చదవండి. వాటితో ఏర్పడే వాక్యాలు చెప్పండి.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| జడ | జయం | ఊయల | గడగడ | దండ | యమ | లంక |
| గడ | జపం | గడప | పటపట | కండ | దయ | బండ |
| ఊడ | గజం | జలగ | ఊరవతల | పంట | గంప | మంట |
| ఓడ | మంచం | పగడం | ఊగడం | ఊక | జలజ | గంట |
| గద | కంచం | వలయం | ఊపడం | ఊచ | దడ | కంటకం |

ఉదా: సీత పూలజడ వేసుకొంది.

## III రాయండి



**(అ) కింది అక్షరాలను చదవండి. వాటితో ఏర్పడే పదాలను చెప్పండి. గీతల్లో అందంగా రాయండి.**

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆ | మ | డ | ఓ | చ | ద | జ | ప | ం | క | య | ఊ | ట | ల | ర |

రమ ________ ________ ________ ________

ఊయల ________ ________ ________ ________

________ ________ ________ ________ ________

________ ________ ________ ________ ________

©SCERT not to be republished

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) ఇల్లు, ఇంటి ముందు పూలమొక్కలు, చెట్లు ఉన్నట్లు చిత్రం గీయండి. రంగులు వేయండి. బొమ్మను గురించి చెప్పండి.

©SCERT not to be republished


## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) ఇంటికి సంబంధించిన పదాలను చెప్పండి. వీటిని తెలుగు, ఇంగ్లీషు, హిందీ, ఇతర భాషల్లో ఏమంటారో చెప్పండి. రకరకాల ఇళ్ల బొమ్మలు సేకరించండి. చార్టులో అతికించండి. పేర్లు రాయండి. ప్రదర్శించండి.

యూనిట్ 1

# 3. ఉడత



ఉడతా! ఉడతా! ఓ ఉడతా!
దిగి వస్తావా? మిఠాయి పెడతా!

చెట్టు ఎక్కడం ఎట్లాగో
గుట్టు విప్పి మరి చెబుతావా!
కొమ్మలు తిరగడమెట్లాగో
నెమ్మదిగా వివరిస్తావా?

చిటారు కొమ్మన ఉంటావు
హఠాత్తుగా దిగి వస్తావు
చప్పుడు కొంచెం వినబడితే
చప్పున తప్పుకుంటావు!

చిట్కాలేవో చెబుతావా?
చిటారు కొమ్మకు చేరెదను!
మెళుకువలన్నీ చెబుతావా?
హుటాహుటిన దిగివచ్చెదను!

వారధికట్టే సమయాన
సాయపడితివట రామునికి
ఉడతాభక్తికి నీపేరే
తలచుకొందురు ఎప్పటికీ!



రచన : **పులిపాటి**
మూలం : మల్లెల మందారాలు,
బాలల అకాడమి, హైదరాబాద్

© SCERT not to be republished


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి




(అ) గేయాన్ని లయబద్ధంగా పాడండి. అభినయించండి.

(ఆ) పాఠం చిత్రంలోని పాప ఉడతకు ఏమి చెప్తున్నదో ఊహించి చెప్పండి.

(ఇ) గేయంలో ఉడత గురించి ఏముంది?

(ఈ) ఉడత ఏమేం చేయగలదు? మీరేమేమి చేయగలరు?

### II చదవండి



(అ) కింది పదాలను గేయంలో గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| ఉడత | చెట్టు | గుట్టు | చప్పుడు |
| వివరిస్తావా | మిఠాయి | ఉడతాభక్తి | కొమ్మలు |

(ఆ) కింది బొమ్మలను గురించి మాట్లాడండి. పదాలను చదవండి. అక్షరాలు చెప్పండి.




ఉడత

| | | |
|---|---|---|
| ఉ | డ | త |



అరక

| | | |
|---|---|---|
| అ | ర | క |




పనస

| | | |
|---|---|---|
| ప | న | స |




శనగ

| | | |
|---|---|---|
| శ | న | గ |



వల

| | |
|---|---|
| వ | ల |



హంస

| | | |
|---|---|---|
| హ | ం | స |

© SCERT not to be republished

(ఇ) పాఠంలోని అక్షరాలను ముందు పాఠంలో మీరు నేర్చుకున్న అక్షరాలను కింది వర్ణమాలలో గుర్తించండి. "◯" చుట్టండి.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ
ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః
క ఖ గ ఘ ఙ
చ ౘ ఛ జ ౙ ఝ ఞ
ట ఠ డ ఢ ణ
త థ ద ధ న
ప ఫ బ భ మ
య ర ఱ ల ళ వ శ ష స హ

(ఈ) కింది పదాలను ధారాళంగా చదవండి. వాటితో ఏర్పడే వాక్యాలు చెప్పండి.

అరక శనగ బలపం ఉమ వడ వంట అలమర ఉంగరం
నటన తబల కడవ పడవ ఉడత పడవ ఉలవ ఉరమడం
దంతం రంపం నగరం కంపం వల పడగ శరం వలస
నకనక సలసల తకతక వలవల పనస కలశం ఉరకడం నడక
తల తలగడ నస సగం రమ రగడ కరకర జనం
వరస వల వనజ శంక హలం

ఉదా: ఉమ వడ తింటున్నది.

## III రాయండి



(అ) బొమ్మను చూసి సరైన పదాలను ఖాళీలలో రాయండి.

1.  జామకాయ తింటుంది.


_______________ జామకాయ తింటుంది.

©SCERT not to be republished


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

2. రవి  కావాలని అడిగాడు.

రవి ______________ కావాలని అడిగాడు.

3. జాలరి  విసిరాడు.

జాలరి ______________ విసిరాడు.

4. అమల, బాలలకు  లు పంచింది.

అమల, బాలలకు ______________ లు పంచింది.

(అ) కింది అక్షరాలను చదవండి. వాటితో ఏర్పడే పదాలను చెప్పండి. గీతల్లో అందంగా రాయండి.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ర | ఉ | త | న | స | శ | వ | ప | ం | క |
| గ | జ | డ | ద | చ | మ | ల | ట | ఆ | బ | హ |

ఉదా:

శంకరం    దయ    మంచం

(ఇ) మీరు నేర్చుకున్న పదాలను మీ నోటు పుస్తకాలలో రాయండి.

© SCERT not to be republished

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) కింది బొమ్మను చూడండి. ఉడత, పాప ఏం మాట్లాడుకుంటున్నారో చెప్పండి.



© SCERT not to be republished

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) ఉడత చిన్న జంతువు కదా! ఇలా చిన్నగా ఉండే జంతువుల పేర్లు చెప్పండి. వాటిని ఇంగ్లీషు, హిందీ, ఇతర భాషల్లో ఏమంటారో చెప్పండి. చిన్న జంతువుల బొమ్మలు గీయండి. పేర్లు రాయండి. ఆల్బం తయారుచేయండి.




### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | సన్నివేశ చిత్రాలు, బడి గురించి మాట్లాడగలను. | ఔను / కాదు |
| 2. | బడి, ఇల్లు, ఉడత పాఠాలలోని పదాలను చదవగలను. | ఔను / కాదు |
| 3. | ఇప్పటివరకు నేర్చుకున్న అక్షరాలతో కొత్త పదాలను తయారుచేయగలను; రాయగలను. | ఔను / కాదు |
| 4. | పాఠాలలో నేర్చుకున్న పదాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | గేయాన్ని పొడిగించగలను. సంభాషణను ఊహించి చెప్పగలను. | ఔను / కాదు |

# యూనిట్ 1 చీమ - పావురం


చదువు - ఆనందించు



నీటిలో చీమ పడింది.



పావురం దానికి సాయంగా ఒక ఆకును వేసింది.



చీమ ఆకుపైకి చేరి ఒడ్డుకు చేరింది.



ఒకరోజు పావురానికి వేటగాడు గురిపెట్టాడు.



ఇది గమనించిన చీమ వేటగాణ్ణి కుట్టింది.



బాణం గురి తప్పింది. పావురం ఎగిరిపోయింది.

© SCERT not to be republished

యూనిట్ 2

# 4. వాన



వెళ్లిందీ ఎండాకాలం
భగభగ మంటలు మండే కాలం
వచ్చిందీ వానాకాలం
వర్షాలూ కురిసే కాలం

చిటపట చిటపట చినుకులు కురియా
బొటబొట బొటబొట ధారలు కారా
చూరుల వెంబడి ధారలు కారా
బాలుర కెంతో ఆనందం ॥ వెళ్ళిందీ ॥

జలజల పారే నీటికాలువలో
పడవలగట్టి వదలంగా
చరచర చరచర పడవలు నడువా
అరయుట కెంతో ఆనందం. ॥ వెళ్ళిందీ ॥

– న్యాయపతి రాఘవరావు.
బడిబాట (బాలగేయాలు)

© SCERT not to be republished




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి




అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి.

(ఆ) పాఠం చిత్రం చూడండి. చిత్రంలో ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి?

(ఇ) వాన అంటే మీకు ఇష్టమా? ఎందుకు? వాన వస్తే మీరేం చేస్తారు?

(ఈ) వానలు కురవకపోతే ఏం జరుగుతుంది?




### II చదవండి





(అ) పాఠంలో కింది పదాలు ఎక్కడున్నాయో గుర్తించి వాటి చుట్టూ "◯" చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| వానాకాలం | ఎండాకాలం | చిటపట | జలజల | చరచర |
| పడవ | ధారలు కారా | మండే కాలం | చినుకులు | ఆనందం |

(ఆ) కింది బొమ్మలను చూడండి. పదాలు చెప్పండి. వాటి గురించి మాట్లాడండి. చిత్రంలో వాటిని గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| వాన | జామ | తాత | కాకర |

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| టపాకాయ | కాగడా | తామర | టమాటా |

© SCERT not to be republished

(ఇ) కింది అక్షరాలమధ్య తేడాను గుర్తిస్తూ చదవండి. వీటితో ఏర్పడే పదాలు చెప్పండి. ఆ పదాలతో వాక్యాలు చెప్పండి.

| ి | ా |
|---|---|
| క | కా |
| గ | గా |
| చ | చా |
| జ | జా |
| ట | టా |
| డ | డా |
| త | తా |
| ద | దా |
| న | నా |
| ప | పా |

| ి | ా |
|---|---|
| బ | బా |
| మ | మా |
| య | యా |
| ర | రా |
| ల | లా |
| వ | వా |
| శ | శా |
| ష | షా |
| స | సా |
| హ | హా |

ఉదా: కాయ     కాకరకాయ చేదుగా ఉంటుంది.

(ఈ) కింది పదాలు చదవండి. గీత గీసిన అక్షరాల మధ్యగల తేడాను గుర్తిస్తూ చదవండి.

కలం - కాలం     రమ - రామ

గద - గాలం     వరం - వారం

జడ - జామ     సవరం - సాగరం

నడక - నావ     హలం - హారం

తల - తాత     పదం - పాదం

క - ా - కా

'క' కు దీర్ఘం (ా) ఇస్తే 'కా' అని దీర్ఘంగా పలకాలి.

© SCERT not to be republished

(ఉ) కింది పదాలను, వాక్యాలను ధారాళంగా చదవండి.

| | | | | |
|---|---|---|---|---|
| పాప | దారం | వాన | చామ | రాజా |
| తాత | మామ | తామర | నావ | లాలస |
| గాలం | కాయ | జాతర | పాయసం | వాత |
| బాల | జామ | పాతర | మానస | శారద |
| పాట | వారం | కాకర | యాతన | సాగరం |




పాట పాట ఏం పాట
పాట పాట వాన పాట
పాపా పాపా మా పాప
అందాల గారాల పాప

(ఊ) కింద ఇచ్చిన పదాలలో గీత గీసిన అక్షరాలను సరిచేసి చదవండి. రాయండి.

ఉదా: జమకాయ – జామకాయ

1. టపకాయ. . . . . . . . . . . . . . .
2. తతతల . . . . . . . . . . . . . . .
3. వనకలం. . . . . . . . . . . . . . .
4. సగరం . . . . . . . . . . . . . . .
5. ఎండకలం. . . . . . . . . . . . . . .






## III రాయండి



(అ) కింది పట్టికలోని అక్షరాలకు "ా" చేర్చి రాయండి.



| | | | | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
| ా | కా | | | | | | | | | | | | | | | | | | | | |

(ఆ) ఖాళీలను సరైన అక్షరాలతో పూరించండి.

|  |  |  |  |
|---|---|---|---|
| ___ ___ ర | ___ త | కాగ ___ | ట ___ కాయ |



© SCERT not to be republished

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| ___ మర | ట ___ టా | ___ మ | ___ న |

(ఇ) "✓", "ా" అక్షరాలతో ఏర్పడే మనుషుల పేర్లు, ఊర్ల పేర్లు రాయండి.

ఉదా: శారద ఉదా: బాసర

________________ ________________

________________ ________________

________________ ________________

________________ ________________

________________ ________________

(ఈ) కింది వాక్యాలను గీతలలో అందంగా రాయండి.

మనం వాన పాట పాడగలం

---

---

జామ కావాలా? కాకరకాయ కావాలా?

---

---

© SCERT not to be republished




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) మీరూ బొమ్మను గీయండి. బొమ్మ గురించి రాయండి.



(ఆ) కాగితంతో పడవ చేయండి. ఎలా తయారుచేయాలో చెప్పండి.

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) ఇతర భాషల్లోని వానపాటలను సేకరించండి. మీ మిత్రులతో కలిసి పాడండి.

© SCERT not to be republished



### నేనివి చేయగలనా?



1. పాఠం చిత్రం గురించి మాట్లాడగలను. గేయాన్ని రాగంతో పాడగలను. ఔను / కాదు
2. గేయాన్ని ధారాళంగా చదవగలను. గేయంలోని పదాలను, దీర్ఘాలను, అక్షరాలను గుర్తించగలను. ఔను / కాదు
3. దీర్ఘం ఉన్న అక్షరాలతో పదాలను తయారుచేయగలను. వాటిని చదవగలను, రాయగలను. ఔను / కాదు
4. దీర్ఘం ఉన్న పదాలను, చిన్న చిన్న వాక్యాలను చూడకుండా రాయగలను. ఔను / కాదు
5. బొమ్మను గీసి, దాన్ని గురించి రాయగలను. ఔను / కాదు

యూనిట్ 2

# 5. ఉగాది

వసంత కాలపు ఉగాదికి
కోకిల పలికెను ఆహ్వానం
వేప, మామిడి పూతలతో
తరువులు ఇచ్చెను బహుమానం
పెద్దలు పిన్నలు సందడితో
అభినందనలు తెలిపారు
ఉగాది పచ్చడి చేయుటకై
అమ్మ, అక్కలు కలిశారు
వేపపూతను కోశారు
చెరకు రసాన్ని తీశారు
మిరియపు కారం వేశారు
చిటికెడు ఉప్పు చేర్చారు
మామిడి పిందెలు తురిమారు
చింతపులుసులో కలిపారు

తీపి, కారం, పులుపు, చేదు
ఉప్పు, వగరు రుచులే రుచులు
ఆరు రుచులతో పచ్చడిచేసి
అందరు మెచ్చగ పంచారు.





© SCERT not to be republished



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి



(అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి.


(ఆ) పాఠం చిత్రం చూడండి. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఏం చేస్తున్నారు?

(ఇ) గేయంలో ఏయే రుచులను గురించి చెప్పారు? ఆ రుచులనిచ్చే పదార్థాలను మరికొన్నిటిని చెప్పండి?

(ఈ) మీరు ఏయే పండుగలు చేసుకుంటారు? ఆ రోజున ఏం చేస్తారు?

(ఉ) మీ మిత్రుని ఇంట్లో ఉగాది పండుగను ఎలా జరుపుకొంటారు?

### II చదవండి



(అ) పాఠంలో కింది పదాలు ఎక్కడున్నాయో గుర్తించి "◯" చుట్టండి.


| | | | | |
|---|---|---|---|---|
| ఉగాది | సందడి | మామిడి | పిన్నలు | కలిసి |
| మిరియం | చింత | తీపి | కారం | పచ్చడి |


(ఆ) గేయంలో చివర 'రు' వచ్చిన పదాలు కింద గీత గీయండి.

(ఇ) కింది బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి. పాఠం చిత్రంలో వాటిని గుర్తించండి.



చిలక


వీణ



మామిడి



చీమ


సీసా



కిటికీ



కిరీటం


బీరకాయ


మీసం


దీపం


బండి


విమానం

© SCERT not to be republished

**(ఈ) కింది పదాలను చదవండి గీత గీసిన అక్షరాల తేడాను గమనించండి.**

విమల గీత చిలక చీమ

**'ఇ'** అనే ధ్వని ఉన్న అక్షరం ఏది?

**'ఈ'** అనే ధ్వని ఉన్న అక్షరం ఏది?

' ి ' ఉంటే 'ఇ' చేర్చి చదవాలి.

' ీ ' ఉంటే 'ఈ' చేర్చి చదవాలి.

**(ఉ) కింది అక్షరాలమధ్య తేడాను గమనిస్తూ చదవండి. వీటితో ఏర్పడే పదాలు చెప్పండి. వాటిని ఉపయోగించి వాక్యాలు చెప్పండి.**

| | | |
|---|---|---|
| అ | ఇ | ఈ |
| ✓ | ి | ీ |
| క | కి | కీ |
| గ | గి | గీ |
| చ | చి | చీ |
| జ | జి | జీ |
| ట | టి | టీ |
| డ | డి | డీ |
| త | తి | తీ |
| ద | ది | దీ |
| న | ని | నీ |
| ప | పి | పీ |

| | | |
|---|---|---|
| ✓ | ి | ీ |
| బ | బి | బీ |
| మ | మి | మీ |
| య | యి | యీ |
| ర | రి | రీ |
| ల | లి | లీ |
| వ | వి | వీ |
| శ | శి | శీ |
| ష | షి | షీ |
| స | సి | సీ |
| హ | హి | హీ |
| ళ | ళి | ళీ |

ఉదా: చీమ – చీమ చాలా చిన్నది.

సీత గీతను కలిసింది.

© SCERT not to be republished


(ఊ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల తేడాను గమనిస్తూ చదవండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| గిలక | గీత | గాలి | లీల | చిలక | చీమ | విమల | వీణ |
| పిలక | పీట | దారి | లారీ | కిటికీ | కీటకం | నింగి | నీడ |
| గిరిజ | రీటా | సినిమా | సీసా | మిరప | మీగడ | పిడి | పీక |
| దివిటీ | దీపం | కాకి | కీరదోస | | | | |

(ఎ) కింది పదాలను, వాక్యాలను ధారాళంగా చదవండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| బడి | బీర | తిల | తీగ | విమల | వీణపాట |
| గడి | సీత | మనీష | బీరతీగ | కిటికీ | విలవిల |
| తడి | పీత | వినీల | వీరవనిత | గిలక | బిరబిర |
| జాడీ | నీతి | గిరీశం | దీపావళి | చిలక | చిటపట |
| బావి | దీవి | సమీపం | గాలిపటం | నీరజ | కిలకిల |
| రాగి | పీక | సంగీతం | జీడిమామిడి | పాలసీసా | మిలమిల |
| కాకి | టీకా | జీవితం | ఖాళీజాగా | | |

గిలకబావిమీద రామచిలక ఉంది.
గీత సినిమా పాట బాగా పాడింది.
వాణి వీణ మీటింది.
శివ పంటికింద రాయి పడింది.



(ఏ) సరైన పదాలను కలిపి చదవండి - రాయండి.

| | | |
|---|---|---|
| సీసా | చిరిగింది. | ఉదా: సీసా పగిలింది. |
| రాణి | ఎగిరింది | ________________ |
| పాట | పగిలింది | ________________ |
| కాగితం | అరిచింది | ________________ |
| గాలిపటం | పాడింది | ________________ |

© SCERT not to be republished

## III రాయండి



(అ) కింది పట్టికలోని అక్షరాలకు ' ి ', ' ీ ' చేర్చి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ి | కి | | | | | | | | | | | | | | | | | | | | |
| ీ | కీ | | | | | | | | | | | | | | | | | | | | |

(ఆ) కింది వాక్యాలను గీతలలో అందంగా రాయండి.

బీరతీగ మీద కాకి వాలింది

సంగీత బడికి బిరబిర నడిచింది

(ఇ) కింది గళ్లలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| చీ | కి | మ | ష | నీ |
| త | టి | డి | డ | ట |
| నం | శి | రీ | ది | జీ |
| దీ | పం | ష | పీ | క |
| గ | మి | ణ | వి | మ |

తడి ______ ______

పీత ______ ______


______ ______ ______

______ ______ ______

______ ______ ______


©SCERT not to be republished

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. రంగు వేయండి. పేరు రాయండి.

ఈ కాయతో ఏమేమి చేస్తారో చెప్పండి.



© SCERT not to be republished

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) మీ తరగతిలోని పిల్లలు ఎవరెవరూ ఏఏ పండుగలు జరుపుకొంటారు? చార్ట్‌పై రాసి ప్రదర్శించండి. ఏదైనా ఒక పండుగను వారు ఎలా జరుపుకొంటారు? మీరు కూడా అలాగే జరుపుకుంటారా? తెలుసుకొని చెప్పండి.




### నేనివి చేయగలనా?



1. పాఠంలో ఉన్న చిత్రాన్ని గురించి మాట్లాడగలను. గేయాన్ని రాగంతో పాడగలను. ఔను / కాదు
2. గేయాన్ని ధారాళంగా చదవగలను. గేయంలోని ి, ీ ఉన్న పదాలను గుర్తించగలను. ఔను / కాదు
3. ి, ీ ఉన్న అక్షరాలతో పదాలను తయారుచేయగలను. వాటిని చదవగలను. రాయగలను. ఔను / కాదు
4. గుడి, గుడి దీర్ఘం ఉన్న పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. ఔను / కాదు
5. బొమ్మను గీసి దాన్ని గురించి చెప్తాను. దాంతో ఏమేమి చేస్తారో చెప్పగలను. ఔను / కాదు

## యూనిట్ 2

# 6. పూచిన పూలు



పూచిన పూలూ ఏమన్నాయి?
విచ్చిన పూలూ ఏమన్నాయి?

పిల్లల్లారా రమ్మన్నాయి!
లచ్చికి దండలు గుచ్చన్నాయి!

రోజా పూలూ ఏమన్నాయి?
జాజీ పూలూ ఏమన్నాయి?

రాజూ రాణికి ఇమ్మన్నాయి!
మోజుగా వాసన చూడన్నాయి!

బంతీ పూలు ఏమన్నాయి?
చామంతీ పూలూ ఏమన్నాయి?

బంతులాటా ఆడన్నాయి!
పూబంతులాటా ఆడన్నాయి!

– న్యాయపతి రాఘవరావు



© SCERT not to be republished



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి



(అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి.


(ఆ) పాఠంలో ఉన్న చిత్రాన్ని చూడండి. చిత్రంలో ఎవరెవరున్నారు? ఏమేం చేస్తున్నారు?

(ఇ) పూలను దేనికి ఉపయోగిస్తారు?

(ఈ) ఏ ఏ పూలను పూలదండలకు ఉపయోగిస్తారు?

(ఉ) మీ ఊరిలో ఏయే పూలు దొరుకుతాయి? బయటి ఊర్లనుంచి ఏ ఏ పూలు వస్తాయి?

### II చదవండి



(అ) కింది పదాలను చదవండి. గేయంలో వాటిని గుర్తించి గీత గీయండి.


పూచిన పూలు　　దండలు

మోజుగ వాసన　　రోజా పూలు


బంతీ పూలు　　చామంతి పూలు

ఏమన్నాయి　　బంతులాట.


ఆ) కింది బొమ్మలను గురించి మాట్లాడండి. పదాలను చదవండి. గీతగీసిన అక్షరాలు చెప్పండి.



ఆవు



పులి



ఆకు



పాము



గూడు

3

మూడు



తలుపు



పూలు

© SCERT not to be republished

(ఇ) కింది పదాలను చూడండి. గీత గీసిన అక్షరాల తేడాను గమనించండి.

గుడి – గూడు

కుడి – కూడు

“ ు ” దీన్ని ‘కొమ్ము’ అంటాం. “ ూ ” దీన్ని ‘కొమ్ముదీర్ఘం’ అంటాం.

“ ు ” ఉంటే “ఉ” చేర్చి చదవాలి. “ ూ ” ఉంటే “ఊ” చేర్చి చదవాలి.

(ఈ) కింది అక్షరాల మధ్య తేడాను గుర్తిస్తూ చదవండి. వీటితో ఏర్పడే పదాలు చెప్పండి. ఆ పదాలతో వాక్యాలు చెప్పండి.

| | | |
|---|---|---|
| అ | ఉ | ఊ |
| ✓ | ు | ూ |
| క | కు | కూ |
| గ | గు | గూ |
| చ | చు | చూ |
| జ | జు | జూ |
| ట | టి | టీ |
| ట | టు | టూ |
| డ | డు | డూ |
| త | తు | తూ |
| న | ను | నూ |
| ప | పు | పూ |

| | | |
|---|---|---|
| ✓ | ు | ూ |
| బ | బు | బూ |
| మ | ము | మూ |
| య | యు | యూ |
| ర | రు | రూ |
| ల | లు | లూ |
| వ | వు | వూ |
| శ | శు | శూ |
| ష | షు | షూ |
| స | సు | సూ |
| హ | హు | హూ |
| ళ | ళు | ళూ |

© SCERT not to be republished

(ఉ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల తేడాను గమనిస్తూ చదవండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కుండ | కూజా | బురద | బూడిద | తుపాకి | తూనీగ |
| గుడి | గూడు | మునగ | మూలుగు | పులుపు | పూలు |
| రాజు | జూలు | నురుగు | నూరుగురు | దుంప | దూరం |

(ఊ) కింది పదాలను, వాక్యాలను ధారాళంగా చదవండి.

| | | | |
|---|---|---|---|
| ఆవు | కునుకు | కూర | గుంటూరు |
| గుడి | బుడుగు | దూడ | ఏలూరు |
| గాజు | పులుపు | గూడు | కందుకూరు |
| రుచి | ఎరుపు | బూర | టంగుటూరు |
| పాలు | పసుపు | మూర | రాహువు |
| కుండ | నాలుక | పూజ | చుండూరు |
| కుంకుమ | తవుడు | తూము | గూడూరు |
| చదువు | పావురం | రూపాయి | యూరియా |
| ఇటుక | తుల | జూలు | సూచన |
| చురుకు | దుడుకు | కూతురు | దూకుడు |
| నులక | మునగ | చూరు | నూరు రూపాయలు |

రూపాయికి ఒక బూర.

దూడ పాలు తాగుతుంది.

ఆకుకూరలు ఒంటికి మంచివి.

చింతకాయ పులుపుగా ఉంటుంది.

© SCERT not to be republished

(ఎ) కింది గేయం చదవండి.

కలువ పూవు తెలుపు

బంతి పూవు పసుపు

గులాబీలు ఎరుపు

పూలమాలగా కలుపు

(ఏ) పై గేయంలో "ు", "ూ" ఉన్న అక్షరాలను గుర్తించండి. అక్షరం చుట్టూ "◯" చుట్టండి.

## III రాయండి



(అ) కింది పట్టికలోని అక్షరాలకు గుణింతాలు రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ు | కు | | | | | | | | | | | | | | | | | | | | |
| ూ | కూ | | | | | | | | | | | | | | | | | | | | |

పై అక్షరాలతో పదాలు రాయండి.

ఉదా: గూడు ____________ ____________

____________ ____________

____________ ____________

(ఆ) కింది గళ్లలో ఉన్న పదాలు గుర్తించండి. రాయండి. వాటిని ఉపయోగించి వాక్యాలు చెప్పండి. రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఏ | పా | రా | ప | జు |
| కూ | గూ | సు | లూ | వు |
| డి | హు | లు | గు | రు |
| పు | తు | గా | రం | డు |

ఉదా: గూడు : ఇది కాకి గూడు

____________

____________

____________

____________

____________

(ఇ) కింది వాక్యాలను గీతలలో అందంగా రాయండి.

చింతకాయ పులుసు రుచిగా ఉంటుంది

- - - - - - - - - - - - - - - - - - - -

మునగ ఆకు ఒంటికి మంచిది


- - - - - - - - - - - - - - - - - - - -

© SCERT not to be republished


(ఈ) కింది పదాలు చదవండి. చూడకుండా రాయండి. మీకు తెలిసినవి కూడా రాయండి.

| | | | |
|---|---|---|---|
| గుంటూరు | మణుగూరు | టంగుటూరు | చిలకలూరు |
| ఏలూరు | కందుకూరు | చుందూరు | తాండూరు |

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. పేరు రాయండి. దాన్ని గురించి వాక్యాలు రాయండి.



_______________________________________________

_______________________________________________

© SCERT not to be republished

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) రకరకాల పూలు సేకరించండి. కింది పట్టిక పూరించండి.

| పువ్వు బొమ్మ | రంగు | తెలుగులో ఏమంటారు? | హిందీలో ఏమంటారు? | ఇంగ్లీషులో ఏమంటారు? | ఇతర భాషల్లో ఏమంటారు? |
|---|---|---|---|---|---|
| | | | | | |




### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పాఠంలో ఉన్న చిత్రాన్ని గురించి మాట్లాడగలను. గేయాన్ని రాగంతో పాడగలను. | ఔను / కాదు |
| 2. | గేయాన్ని ధారాళంగా చదవగలను. గేయంలోని ు, ూ ఉన్న అక్షరాలు చేరిన పదాలను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | ు, ూ ఉన్న అక్షరాలు చేరిన పదాలను, చిన్న చిన్న వాక్యాలను చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | ు, ూ ఉన్న అక్షరాలు గల పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | పువ్వుబొమ్మ గీసి దాన్ని గురించి రాయగలను. | ఔను / కాదు |

## వారాల పాట



అల్లి బిల్లి చెల్లి పుట్టె ఆదివారం
షోకు చేయ మొదలుపెట్టె సోమవారం
మల్లె పూలు తలలో పెట్టె మంగళవారం
బుగ్గ మీద చుక్క పెట్టె బుధవారం
ఘల్లు ఘల్లు గజ్జె కట్టె గురువారం
చుక్కల చుక్కల గౌను వేసె శుక్రవారం
చెంగు చెంగున బడికి వెళ్ళె శనివారం
మెచ్చి ఇచ్చె పంతులుగారు అక్షరహారం

© SCERT not to be republished

## తెలుగు నెలల పాట

నెలలండి నెలలు తెలుగు నెలలు
పన్నెండు నెలలండి తెలుగు నెలలు


చైత్రం – వైశాఖం
జ్యేష్ఠం – ఆషాఢం
శ్రావణం – భాద్రపదం ॥ నెలలండి ॥
ఆశ్వయుజం – కార్తీకం
మార్గశిరం – పుష్యం
మాఘం – ఫాల్గుణం ॥ నెలలండి ॥

యూనిట్ 2

# 7. ఎందుకని?



కోయిల పాడేదెందుకని? పాటలు బాగా పాడమని




కోడి కూసేదెందుకని? వేకువ జామున లేవమని




నెమలి ఆడేదెందుకని? ఆనందంగా ఉండమని




ఉడత గంతులు ఎందుకని? చింతలు లేక మెలగమని



పావురం చెప్పేదేమిటని? శాంతిని ఎపుడూ కోరమని



తాబేలు చెప్పేదేమిటని? తొందరపాటు తగదని



సాలీడు చెప్పేదేమిటని? పట్టుదలగ పైకెదగమని



కుందేలు చెప్పేదేమిటని? ఖుషీఖుషీగా ఉండమని



ఒంటెలు చెప్పేదేమిటని? ఒంటరితనం వీడమని



చేపలు చెప్పేదేమిటని? చురుకుగా ఎప్పుడు ఉండమని


© SCERT not to be republished



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి




(అ) గేయాన్ని పాడండి. అభినయించండి.

(ఆ) పాఠంలో ఉన్న చిత్రాన్ని చూడండి. చిత్రంలో ఏమేమి ఉన్నాయో చెప్పండి.

(ఇ) పాఠంలో ఉన్న చిత్రంలో జంతువులు కాకుండా మీకు తెలిసిన మరికొన్ని జంతువులను, పక్షులను చెప్పండి.

(ఈ) గేయం వల్ల మీరు ఏమి నేర్చుకున్నారు?







### II చదవండి



(అ) కింది పదాలను చదవండి. గేయంలో వాటిని గుర్తించి గీత గీయండి.

| | | | | |
|---|---|---|---|---|
| కోయిల | నెమలి | ఒంటె | ఖుషీఖుషీగా | చెప్పేదేమిటని |
| ఉడత | పావురం | పాటలు | చురుకు | మెలగమని |
| తాబేలు | సాలీడు | కాకులు | లేవమని | పైకెదగమని |

(ఆ) కింది బొమ్మలను చూడండి. పదాలు చెప్పండి.

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| నెమలి | తేలు | జెండా | మేక |
|  |  |  |  |
| చేప | తేనెటీగ | గేదె | చెరకుగడ |
|  |  | 2 |  |
| బెండకాయ | అరటిగెల | రెండు | లేడి |

© SCERT not to be republished

**(ఇ) కింది పదాలను చూడండి. గీత గీసిన అక్షరాల తేడాను గమనించండి.**

గెల - గేదె

చెరకు - చేప

" ఎ" అనే ధ్వని ఉన్న అక్షరం ఏది?

"ఏ" అనే ధ్వని ఏ ఏ అక్షరాలకు ఉంది?

" ె " అని ఉంటే "ఎ" అని చదవాలి.

" ే " అని ఉంటే "ఏ" అని చదవాలి.

**(ఈ) కింది అక్షరాల మధ్య తేడాను గమనిస్తూ చదవండి. వీటితో ఏర్పడే పదాలు చెప్పండి. ఆ పదాలను ఉపయోగించి వాక్యాలు చెప్పండి.**

| | | |
|---|---|---|
| అ | ఎ | ఏ |
| ✓ | ె | ే |
| క | కె | కే |
| గ | గె | గే |
| చ | చె | చే |
| జ | జె | జే |
| ట | టె | టే |
| డ | డె | డే |
| త | తె | తే |
| ద | దె | దే |
| న | నె | నే |
| ప | పె | పే |

| | | |
|---|---|---|
| ✓ | ె | ే |
| బ | బె | బే |
| మ | మె | మే |
| య | యె | యే |
| ర | రె | రే |
| ల | లె | లే |
| వ | వె | వే |
| శ | శె | శే |
| ష | షె | షే |
| స | సె | సే |
| హ | హె | హే |
| ళ | ళె | ళే |

ఉదా: నెల వెల నేల చేను

జనవరి ఒక నెల

© SCERT not to be republished

(ఉ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల తేడాను గమనిస్తూ చదవండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| గెల | – | గేదె | రెండు | – | రేపు |
| నెల | – | నేల | మెరక | – | మేత |
| మెడ | – | మేడ | పెసర | – | పేను |
| చెరకు | – | చేను | మెరుపు | – | మేను |

(ఊ) కింది పదాలను, వాక్యాలను ధారాళంగా చదవండి.

| | | | |
|---|---|---|---|
| తెలుగు | తేట | చేను | బెండకాయ |
| వెలుగు | వేరు | టేకు | భారతదేశం |
| నెమలి | వేడి | సేవ | పంటచేలు |
| సెలవు | లేడి | వేరు | అరటిగెల |
| తెలుపు | తేనె | పేరు | తేనెపట్టు |
| మెరుపు | మేక | పేడ | తేట తెలుగు |
| తెలుసు | తేరు | నేరేడు | దేవుడి రథం |

నా పేరు వెంకటరావు.
మా ఊరు వేములవాడ.
నా పేరు మేనక.
మా ఊరు వేమూరు.

© SCERT not to be republished

## III రాయండి



(అ) కింది అక్షరాలకు ' ె ' ' ే ' చేర్చి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ె | కె | | | | | | | | | | | | | | | | | | | | |
| ే | కే | | | | | | | | | | | | | | | | | | | | |

(అ) కింది పదాలను చదవండి. వీటిలో తినేవి ఏవి? కిరాణా సామానులు ఏవి? రాయండి.

| | | | |
|---|---|---|---|
| అరిసెలు | దోసెలు | మెంతులు | పూరీ |
| పెసలు | బూరెలు | గారెలు | కందులు |
| మిరియాలు | కాజాలు | జిలేబి | నూనె |
| మినుములు | గసగసాలు | ఉలవలు | ధనియాలు |

| తినుబండారాలు | కిరాణాసామానులు |
| --- | --- |
| | |
| | |
| | |
| | |
| | |
| | |

(ఈ) కింది వాక్యాలను గీతలలో అందంగా రాయండి.

గారెలు బూరెలు తిందామా?

చేసిన మేలు మరవకు

© SCERT not to be republished

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



(ఆ) కింది గేయాన్ని పొడిగించి చెప్పండి.



ఆవులు చెప్పేదేమిటని?
రోజూ పాలు తాగమని
కుక్కలు చెప్పేదేమిటని?
. . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . .

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) పక్షుల బొమ్మలు సేకరించండి. చార్టుమీద అతికించండి. ఏ ఏ భాషల్లో ఏమంటారో రాయండి.



### నేనివి చేయగలనా?




1. పాఠంలో ఉన్న చిత్రాన్ని గురించి మాట్లాడగలను. గేయాన్ని రాగంతో పాడగలను. ఔను / కాదు
2. గేయాన్ని ధారాళంగా చదవగలను. ా, ే పదాలను గేయంలో గుర్తించగలను. ఔను / కాదు
3. ా, ే ఉన్న అక్షరాలు చేరిన పదాలను, చిన్న చిన్న వాక్యాలను చదవగలను, రాయగలను. ఔను / కాదు
4. ా, ే ఉన్న అక్షరాలు చేరిన పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. ఔను / కాదు
5. గేయాన్ని పొడిగించి చెప్పగలను. ఔను / కాదు

© SCERT not to be republished

## యూనిట్ 2

# 8. కొంటె కోతి



కోతిబావ నీకు కాస్త కోపమెక్కువ
కొంటెపనులు అంటె నీకు కోరికెక్కువ
చిలిపివాళ్లు పలుకరిస్తె చిందులెక్కువ
అరటిపళ్లు చూస్తె చాలు ఆశలెక్కువ
పిందెలన్ని తుంచిపెట్ట ప్రీతి ఎక్కువ
కానిపనులు చేయుటలో గర్వమెక్కువ
కొబ్బరంటె చాలు నీకు ఇష్టమెక్కువ
రొట్టెముక్క చూస్తెనేమొ లొట్టలెక్కువ
దుకాణాలు చూస్తె నీకు దూకుడెక్కువ
కర్రపుల్ల చూడగానె కంపమెక్కువ
గుణములన్ని ఎంచిచూడ కుదురు తక్కువ
గుడి గోపురమెక్కితే గంతులెక్కువ

రచన : కస్తూరి నరసింహమూర్తి
మూలం : మల్లెలు మందారాలు
(బాలగేయాలు)

© SCERT not to be republished

# ఇవి చేయండి


## I వినండి - మాట్లాడండి

(అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి. అభినయం చేయండి.

(ఆ) పాఠం చిత్రం చూడండి. చిత్రం గురించి మాట్లాడండి.

(ఈ) కోతి చేసే పనులను ఎప్పుడైనా చూశారా? ఏం చేస్తుందో చెప్పండి?

(ఉ) పక్క చిత్రంలో కోతి ఏం చేస్తూ ఉంది? ఎందుకు?



## II చదవండి


(అ) కింది పదాలను చదవండి. గేయంలో వాటిని గుర్తించి గీత గీయండి.

| | | | | |
|---|---|---|---|---|
| కోతిబావ | చిలిపి | చూడగానె | దూకుడెక్కువ | గోపురమెక్కితే |
| ఆశ | గుణము | ఎంచిచూడ | కంపమెక్కువ | కోరికెక్కువ |
| ప్రీతి | పిందెలు | కొబ్బరంటె | చిందులెక్కువ | పలుకరిస్తె |

(ఆ) కింది బొమ్మలను చూడండి. పదాలు చెప్పండి. వాటి గురించి మాట్లాడండి.



గొడుగు



కొంగ


బొంగరం


తొండ


పోలీసు


కోడి


దోమ


టోపీ

©SCERT not to be republished

**(ఇ) కింది పదాలను చదవండి గీతగీసిన అక్షరాల తేడాను గమనించండి.**

కొంటె – కోతి    గొడుగు – గోడ

"ఒ" అనే ధ్వని ఉన్న అక్షరం ఏది?

"ఓ" అనే ధ్వని ఉన్న అక్షరం ఏది?

" ొ" ఉంటే "ఒ" అని చదవాలి.

" ో" ఉంటే "ఓ" అని చదవాలి.

**(ఈ) కింది అక్షరాల మధ్య తేడా గమనిస్తూ చదవండి. వీటితో ఏర్పడే పదాలు చెప్పండి. వాటిని ఉపయోగించి వాక్యాలు చెప్పండి.**

| | | |
|---|---|---|
| అ | ఒ | ఓ |
| ✓ | ొ | ో |
| క | కొ | కో |
| గ | గొ | గో |
| చ | చొ | చో |
| జ | జొ | జో |
| ట | టొ | టో |
| డ | డొ | డో |
| త | తొ | తో |
| ద | దొ | దో |
| న | నొ | నో |
| ప | పొ | పో |

| | | |
|---|---|---|
| ✓ | ొ | ో |
| బ | బొ | బో |
| మ | మొ | మో |
| య | యొ | యో |
| ర | రొ | రో |
| ల | లొ | లో |
| వ | వొ | వో |
| శ | శొ | శో |
| ష | షొ | షో |
| స | సొ | సో |
| హ | హొ | హో |
| ళ | ళొ | ళో |

© SCERT not to be republished

**(ఉ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల తేడాను గమనిస్తూ చదవండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| గెల | – | గేదె | రెండు | – | రేపు |
| నెల | – | నేల | మెరక | – | మేత |
| మెడ | – | మేడ | పెసర | – | పేను |
| చెరకు | – | చేను | మెరుపు | – | మేను |

**(ఊ) కింది పదాలను, వాక్యాలను ధారాళంగా చదవండి.**

| | | | | |
|---|---|---|---|---|
| కొంగ | కొలను | పొలం | గొలుసు | మొసలి |
| రొద | చొరవ | దొండ | మొదలు | శొంఠి |
| తొండ | సొగసు | కొడుకు | బొంత | బొంగరం |
| కొండ | పొడవు | పొగ | చోటు | శోకం |
| కోడి | జోరు | డోలు | పోటీ | గోడ |
| నోరు | కోరమీసం | తోక | భోజనం | దోమ |
| బోరు | గోరు | మోకాలు | మోసం | యోగం |

బొంగరం ఆట ఆడదాం.
కోతితోక ఎంత పొడవు?
వానాకాలంలో గొడుగు కావాలి.
ఎండాకాలంలో టోపీ కావాలి.


## III రాయండి






**(అ) కింది పట్టికలోని అక్షరాలకు ' ొ ', ' ో ' చేర్చి రాయండి.**

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ొ | కొ | | | | | | | | | | | | | | | | | | | | |
| ో | కో | | | | | | | | | | | | | | | | | | | | |

**(ఆ) బొమ్మకు తగిన పదాన్ని రాయండి.**




© SCERT not to be republished

(ఇ) కింది గళ్లలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| మొ | స | లి | రో | లు |
| కొం | డ | వ | జు | టో |
| తొం | గో | డ | గో | పి |
| బో | తి | కొ | ల | ను |
| డి | కో | లా | టం | బో |

ఉదా: మొసలి

(ఈ) కింది వాక్యాలను గీతలలో అందంగా రాయండి.

గోడ మీద కోడి ఉంది

కొండల నడుమ కోవెల ఉంది

కోతి తోక పొడవుగా ఉంది

© SCERT not to be republished

## IV సృజనాత్మక వ్యక్తీకరణ




**(అ) కింది సూచనలకు తగిన బొమ్మను గీయండి.**

కొండలు, కొండల నడుమ కోవెల, కోవెల ముందు చెట్లు ఉన్నట్లు గీయండి. రంగులు వేయండి.

**(ఊ) కింది గేయాన్ని పొడిగించండి.**

ఉడత పిల్లకేమొ ఉరుకులెక్కువ
చెట్టుకొమ్మలెక్కడానికి చురుకు ఎక్కువ

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



**(అ) పాఠంలో మీరు నేర్చుకున్న పదాలను హిందీ, ఇంగ్లీషు, ఇతర భాషల్లో రాయండి.**



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | గేయంలోని చిత్రాల గురించి మాట్లాడగలను. గేయాన్ని రాగంతో పాడగలను. | ఔను / కాదు |
| 2. | గేయాన్ని ధారాళంగా చదవగలను. గేయంలోని ా, ో గల పదాలను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | ా, ో ఉన్న అక్షరాలుగల పదాలను, చిన్న చిన్న వాక్యాలను చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | ా, ో ఉన్న అక్షరాలుగల పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | సూచనలకు తగిన బొమ్మను గీసి రంగులు వేయగలను. | ఔను / కాదు |

© SCERT not to be republished

# యూనిట్ 2 9. రైలు ప్రయాణం


"రేపటి నుంచి మాకు వేసవి సెలవులు ఇచ్చారోచ్", అంటూ ఇంట్లోకి వచ్చింది సౌమ్య. "మాకు కూడా సెలవులే", అన్నాడు కౌశిక్. సెలవుల్లో మామయ్యవాళ్ల ఊరు 'వైరా' వెళదాం అంది సౌమ్య. "రైలు ప్రయాణం చాలా సరదాగా ఉంటుంది. రైలులో పోదామమ్మా", అన్నాడు కౌశిక్. ఇంతలో వాళ్ళ నాన్న రాజమౌళి వచ్చాడు. "రైలు ప్రయాణం సరదాగా ఉండడమే కాదు, సౌకర్యంగా కూడా ఉంటుంది. బస్సు ప్రయాణంకంటే కూడా చౌకగా ఉంటుంది", అన్నాడు. అందరూ రైలులోనే వైరా వెళదామనుకొన్నారు.

మర్నాటి సాయంత్రం అందరూ రైల్వే స్టేషనుకు వచ్చారు. రాజమౌళి రైలు టికెట్లు తెచ్చాడు. వైరా పోవడానికి ఖమ్మం వెళ్ళే రైలు వస్తోందని మైకులో చెప్పారు. అందరూ సామాన్లు సర్దుకొన్నారు. కూ... అంటూ కూతవేస్తూ రైలు వచ్చి ఆగింది. సౌమ్య, కౌశిక్ సంబరపడుతూ రైలు ఎక్కారు. ఇద్దరూ కిటికీ పక్కన చేరారు. రైలు కదిలింది. సౌమ్య, కౌశిక్ కిటికీలోనుంచి బయటికి చూస్తున్నారు. చెట్లు, కొండలు, ఇండ్లు, పైర్లు తమతోనే వస్తున్నట్లుగా అనిపించింది. వాళ్ళకు ఇది చాలా వింతగా అనిపించింది. రైలు ఆగిన ప్రతి చోటా రైలు వస్తుందన్న విషయం మైకులో చెబుతున్నారు.

వీళ్ళపక్క సీటులో ఒక బైరాగి కూర్చున్నాడు. ఆ బైరాగి తంబురమీద "మౌనము వీడరా రామా!' అంటూ పాటపాడాడు. "పాట చాలా బాగుంది తాతా!" అంది సౌమ్య.

కొంతమంది, వాళ్ళు తెచ్చుకున్న భోజనాలు తింటున్నారు. సౌమ్య, కౌశిక్ కూడా అమ్మ పెట్టిన టిఫిన్ తిన్నారు. కాసేపు కబుర్లు చెప్పుకొని నిద్రపోయారు.

మర్నాడు పొద్దున రైలు ఖమ్మం స్టేషన్‌లో ఆగింది. అందరూ రైలుదిగారు. వాళ్ల తాతయ్య గౌరీపతిగారు స్టేషనుకు వచ్చారు. అందరూ కలిసి బస్సులో వైరాకు చేరుకొన్నారు. మామయ్యవాళ్ళ ఇంటికి వెళ్ళారు.



© SCERT not to be republished



# ఇవి చేయండి



## I వినండి - మాట్లాడండి




(అ) పాఠంలో ఉన్న చిత్రంలో ఎవరెవరు? ఏమేమి చేస్తున్నారో చెప్పండి?

(ఆ) వేసవి సెలవులు ఇస్తే మీరేం చేస్తారు?

(ఇ) సెలవుల్లో మీరు వెళ్ళిన ప్రాంతం గురించి చెప్పండి.

(ఈ) మీరెప్పుడైనా రైలు ప్రయాణం చేస్తే, దారిలో ఏమేమి చూశారో చెప్పండి.




## II చదవండి



(అ) కింది పదాలను చదవండి. పాఠంలో వాటిని గుర్తించి గీత గీయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| వైరా | రైలు | పైర్లు | సెలవులు | మైకు | మౌనం |
| బైరాగి | కొండలు | చెట్లు | వింత | నిద్ర | కిటికీ |

(ఆ) కింది బొమ్మలు గురించి మాట్లాడండి. పదాలను చదవండి. అక్షరాలు చెప్పండి.

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| సైకిలు | రైలు | నౌక | గౌను |
|  |  |  |  |
| టైరు | ఔటు | పౌడరు | మైకు |

(ఇ) కింది పదాలను చదవండి గీత గీసిన అక్షరాల తేడాను గమనించండి.

సైకిలు - పౌడరు     రైలు - గౌను

"ఐ" అనే ధ్వని ఉన్న అక్షరం ఏది?

"ఔ" అనే ధ్వని ఉన్న అక్షరం ఏది?

" ై " ఉంటే "ఐ" అని చదవాలి.

" ౌ " ఉంటే "ఔ" అని చదవాలి.

© SCERT not to be republished

(ఈ) కింది అక్షరాలమధ్య తేడా, గుర్తిస్తూ చదవండి. వీటితో ఏర్పడే పదాలు చెప్పండి. ఆ పదాలతో వాక్యాలు చెప్పండి.

| | | |
|---|---|---|
| అ | ఐ | ఔ |
| ✓ | ై | ౌ |
| క | కై | కౌ |
| గ | గై | గౌ |
| చ | చై | చౌ |
| జ | జై | జౌ |
| ట | టై | టౌ |
| డ | డై | డౌ |
| త | తై | తౌ |
| ద | దై | దౌ |
| న | నై | నౌ |
| ప | పై | పౌ |

| | | |
|---|---|---|
| ✓ | ై | ౌ |
| బ | బై | బౌ |
| మ | మై | మౌ |
| య | యై | యౌ |
| ర | రై | రౌ |
| ల | లై | లౌ |
| వ | వై | వౌ |
| శ | శై | శౌ |
| ష | షై | షౌ |
| స | సై | సౌ |
| హ | హై | హౌ |
| ళ | ళై | ళౌ |

©SCERT not to be republished

ఉదా: చౌక

సంతలో టమాటాలు చాలా చౌకగా దొరుకుతాయి.

ఉ) కింది పదాలను, వాక్యాలను ధారాళంగా చదవండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| సైకిలు | ఇరవై | తౌడు | గౌను | యాభై | ఔటు | పైరు |
| జైలు | గౌను | లైటు | పైసలు | గౌరి | చైను | శైలజ |
| తౌడు | వైరు | డైరీ | గౌరవం | మైనా | సైరను | బౌలరు |
| రైలు | జౌళి | పౌడరు | బైకు | చౌక | నౌకరు | మైకు |
| నౌక | పౌరుషం | రైతు | గోడౌను | ఔషధం | | |

నా పేరు గౌరి.
మా తాత పేరు రాజమౌళి.
మా ఊరు కైకలూరు.
మా తాతగారి ఊరు సైదాబాదు.
నేను మా మామగారి ఊరికి పోయాను.
పొలంలో పైరును చూశాను.



**(ఊ) కింది వాక్యాలను చదవండి. గీత గీసిన అక్షరాలను సరిచేసి రాయండి.**

1. పాప గను వేసుకుంది.
   పాప ________ వేసుకుంది.
2. గదిలో లటు వెలుగుతోంది.
   గదిలో ________ వెలుగుతోంది.
3. రలు కూత కూసింది.
   ________ కూత కూసింది.
4. గౌరి డరీ రాసింది.
   గౌరి ________ రాసింది.
5. రాజు మకులో పాటలు పాడాడు.
   రాజు ________ పాటలు పాడాడు.



© SCERT not to be republished

## III రాయండి



**(అ) కింది పట్టికలోని అక్షరాలకు గుణింతాలు రాయండి.**

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ై | కై | | | | | | | | | | | | | | | | | | | | |
| ౌ | కౌ | | | | | | | | | | | | | | | | | | | | |

పై అక్షరాలతో పదాలు రాయండి.

ఉదా: కైక ________ గౌను ________ ________ ________ ________

________ ________ ________ ________ ________

(ఆ) కింది వాక్యాలను గీతలలో అందంగా రాయండి.

సైకిలు టైరులో గాలి లేదు

గౌరి పౌడరు రాసుకుంది

రైలులో హైదరాబాదుకు పోయాను

© SCERT not to be republished

(ఇ) కింది గళ్లలోని అక్షరాలతో పదాలు రాయండి.


| | | | | |
|---|---|---|---|---|
| కు | మై | గౌ | కై | ల |
| నౌ | ర | క | లం | తై |
| రై | దై | వం | తౌ | డు |
| రి | గౌ | ను | కౌ | లు |
| లై | టౌ | టు | రు | టై |

ఉదా: మైకు

(ఈ) ా ి ీ ు ూ ె ే ై ొ ో ౌ గుణింతాలతో మరొకొన్ని పదాలు రాయండి.

| ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పాప | కాకి | చీమ | ఆకు | కూర | నూనె | గేదె | మైకు | కొండ | కోతి | చౌక | గంప |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |


## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. పేరు రాయండి. దాన్ని గురించి రాయండి.



## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) రైలు, సైకిలు, విమానం ఇలా ప్రయాణ సాధనాల బొమ్మలను సేకరించండి. వాటిని ఇతర భాషల్లో ఏమంటారో రాయండి.



## నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పాఠంలో ఉన్న చిత్రాన్ని గురించి మాట్లాడగలను. కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను. ై, ౌ ఉన్న అక్షరాలు గల పదాలను పాఠంలో గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | ై, ౌ ఉన్న అక్షరాలు గల పదాలను, వాక్యాలను చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | ై, ౌ ఉన్న అక్షరాలు గల పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | బొమ్మను గురించి వాక్యాలు రాయగలను. పేరు సూచించగలను. | ఔను / కాదు |

© SCERT not to be republished

# యూనిట్ 2 స్నేహితుడి సహాయం


చదువు - ఆనందించు

ఒక చెరువులో తాబేలు ఉండేది. ఆ చెరువుకు దగ్గరలో ఉండే ఒక నక్కతో దానికి స్నేహం ఏర్పడింది. ఒకరోజున వాళ్ళిద్దరూ పిచ్చాపాటీ మాట్లాడుకుంటూఉండగా అక్కడికి చిరుతపులి వచ్చింది. అది గమనించిన నక్క, తాబేలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని తమ నివాసస్థానాలవైపు పరుగెత్తాయి. నక్క మాత్రం వేగంగా పరుగెత్తి తన బొర్రెలోకి దూరింది. తాబేలు మెల్లగా నడుస్తుంది కాబట్టి తన చెరువును చేరుకోలేకపోయింది. చిరుతపులి ఒక్క గంతులో దాన్ని చేరుకొంది. తాబేలుకు ఎక్కడా దాక్కోడానికి అవకాశం చిక్కలేదు. చిరుతపులి తాబేటిని నోట కరచుకొని, దాన్ని తినడానికి ఒక చెట్టు కిందకి తీసుకువెళ్ళింది. కాని, తన పళ్ళతోను, గోళ్ళ బలంతోను ఎంత ప్రయత్నించినా తాబేలు పైనున్న పెంకును కొరకలేక పోయింది. నక్క తన బొర్రెనుంచి ఇదంతా చూస్తూ ఉంది. దానికి తన స్నేహితుడైన తాబేలును కాపాడే ఒక ఉపాయం తోచింది. బొర్రెనుంచి తొంగి చూస్తూ నక్క అమాయికంగా ఇలా అంది: "చిరుతపులిగారూ! తాబేలు శరీరంపైనున్న పెంకును సులభంగా కొరికే మార్గం చెబుతాను. దాన్ని నీటిలోకి విసరండి. కొద్దిసేపట్లోనే అది నానుతుంది. దానిమీదున్న పెంకు మెత్తనవుతుంది. కావలిస్తే పరీక్షించి చూసుకోండి," అంది.

చిరుతపులి, "సరే! ఇప్పుడే పరీక్షిస్తాను" అని తాబేటిని నీటిలోకి విసిరేసింది. ఇంకేమి! తాబేలు చెరువునీటిలో హాయిగా ఈదుకుంటూ నీటి అడుగుకు చేరింది. తాబేలు రాకకోసం ఎదురుచూస్తూ గట్టునే ఉండిపోయింది చిరుతపులి.

యూనిట్ 2

# 10. ఎలుక తెలివి



ఒక అడవిలో ఎలుక, ఏనుగు, ఒంటె స్నేహంగా జీవిస్తున్నాయి. ఆ అడవిలో ఒక ఆశ్రమం ఉంది. ఇవన్నీ ఆశ్రమానికి వెళ్ళి ఋషికి పువ్వులు ఇచ్చేవి. వీటి భక్తికి మెచ్చి ఋషి మహిమగల ఒక వీణను బహుమతిగా ఇచ్చాడు. ఈ వీణను దాచడానికి ఇటుకలతో ఒక ఇల్లు కట్టాలని నిర్ణయించుకున్నాయి అవి. అనుకున్నదే తడవుగా ఐదు రోజుల్లో ఇంటిని కట్టాయి. అందులో వీణను దాచి తాళం వేశాయి. దీన్ని ఒక మేక గమనించింది. సింహంలా వేషం వేసుకుని వచ్చి వీణను ఇమ్మని జంతువులను బెదిరించింది. జంతువులన్నీ ఆలోచించడం మొదలుపెట్టాయి. ఎలుకకు ఒక ఉపాయం తట్టింది. అలాగే వీణను ఇస్తానని సింహంతో చెప్పి ఎలుక వీణ ఉన్న ఇంట్లోకి వెళ్లింది. వీణకు దండం పెట్టింది.

"నీ మహిమతో ఒక ఔటును ప్రసాదించు", అని అడిగింది ఎలుక. వీణ ఔటును ఇచ్చింది. ఎలుక ఔటును వెలిగించింది. 'ఢాం' అంటూ ఔటు పేలింది. మేక భయంతో పరుగులు తీసింది. వేషం బయటపడింది. మేక నిజరూపం తెలుసుకుని జంతువులన్నీ సంతోషంగా నవ్వుకున్నాయి.





## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి




(అ) పాఠంలో ఉన్న చిత్రం చూడండి. ఏవేవి ఉన్నాయి? ఏమేమి చేస్తున్నాయో చెప్పండి.

(ఆ) టపాసులు కాల్చేటప్పుడు ఏ ఏ జాగ్రత్తలు తీసుకుంటారు?

(ఇ) డోలు, సన్నాయి ఏ ఏ సందర్భాల్లో వాయిస్తారో చెప్పండి.

(ఈ) ఈ కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

### II చదవండి





(అ) పై కథలో ఇ, ఎ, ఏ, ఓ, హ అక్షరాలతో ఉన్న పదాలను గుర్తించండి.

(ఆ) పాఠం చదవండి " ే, ా, ీ, ు" ఉన్న అక్షరాలు గల పదాలను గుర్తించి రాయండి.

__________ __________ __________ __________

__________ __________ __________ __________

(ఇ) కింది పదాలను చదవండి. అక్షరాలను గుర్తించండి.

| | | | | |
|---|---|---|---|---|
|  |  |  |  | 5 |
| ఇటుక | ఋషి | ఎలుక | ఏనుగు | ఐదు |
| ఇ టు క | ఋ షి | ఎ లు క | ఏ ను గు | ఐ దు |
|  |  | 1 |  |  |
| ఒంటె | ఔటు | ఒకటి | మేషం | వీణ |
| ఒ ం టె | ఔ టు | ఒ క టి | మే ష ం | వీ ణ |

© SCERT not to be republished

(ఇ) పాఠంలోని అక్షరాలను కింది వర్ణమాలలో గుర్తించండి. "◯" చుట్టండి.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః

క ఖ గ ఘ ఙ

చ ౘ ఛ జ ౙ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ఱ ల ళ వ శ ష స హ

(ఈ) కింది పదాలను చదవండి. వాటితో ఏర్పడే వాక్యాలు చెప్పండి.


| | | | | | |
|---|---|---|---|---|---|
| ఈక | కలప | బంక | పటం | కలకల | హనుమంతుడు |
| ఇల | హంస | బాణం | ఏనుగు | హోలు | ఇంత |
| సరళ | ఔటు | ఏడో | హిందీ | ఊహ | గళం |
| ఇవతల | ఐదు | ఏతం | హుషారు | ఒర | గరళం |
| ఎడమ | తాళం | ఏకం | కుహూ కుహూ | ఉష | కరణం |
| ఒకటి | సహనం | ఏడాది | హెలెన్ | లవణం | ఒంటె |
| ఏతం | ఋషి | ఏరువాక | పదిహేను | ఋణం | ఓడ |
| ఓటు | ఔషధం | ఏకరువు | హైదరాబాదు | | |

ఉదా: మేము ఒక ఔటు పేల్చాం.


## III రాయండి



(అ) కింది వాక్యాలలో చిత్రానికి తగిన పదాన్ని ఖాళీలలో రాయండి.

1. కోతి  పేల్చింది.


   కోతి __________ పేల్చింది.

2. రమ, మంగ  ను చూశారు.


   రమ, మంగ __________ ను చూశారు.

3. కమల  ఎక్కింది.

   కమల __________ ఎక్కింది.

4. వనజ  వాయించింది.

   వనజ __________ వాయించింది.


5.  అడవికి రాజు.

   __________ అడవికి రాజు.


© SCERT not to be republished

(ఆ) మీరు నేర్చుకున్న పదాలను గీతల్లో అందంగా రాయండి.

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) కింది బొమ్మను చూడండి. మీరు గీసి రంగులు వేయండి. దాన్ని గురించి రాయండి.



© SCERT not to be republished

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) "వీణ" ఒక సంగీత వాద్యం కదా! ఇలా మీకు తెలిసిన ఇతర సంగీత వాద్యాల బొమ్మలను సేకరించండి లేదా గియ్యండి. వాటి పేర్లు రాయండి. వాటిని ఇతర భాషల్లో ఏమంటారో చెప్పండి. రాయండి.




### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పాఠంలోని చిత్రం గురించి మాట్లాడగలను. కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠంలోని కథను ధారాళంగా చదవగలను. వర్ణమాలలో ఉన్న అక్షరాలు గల పదాలను కథలో గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | నేర్చుకున్న అక్షరాలతో తయారైన పదాలను, వాక్యాలను చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | నేర్చుకున్న పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | ఏనుగు బొమ్మ గీసి ఏనుగు గురించి రాయగలను. | ఔను / కాదు |

యూనిట్ 3

# 11. తేనెల తేటల మాటలు



తేనెల తేటల మాటలతో
మన దేశమాతనే కొలిచెదమా
భావం, భాగ్యం కూర్చుకుని
నవజీవన యానం చేయుదమా ॥తేనెల॥

సాగరమేఖల చుట్టుకొని
సురగంగ చీరగా మలచుకొని
స్వేచ్ఛాగానం పాడుకొని
మన దేవికి ఇవ్వాలి హారతులు ॥తేనెల॥

గాంగ జటాధర భావనతో
హిమశైల రూపమే నిలబడగా
గలగల పారే నదులన్నీ
ఒక బృందగానమే చేస్తుంటే ॥తేనెల॥

ఎందరొ వీరుల త్యాగఫలం
మన నేటి స్వేచ్ఛకే మూలబలం
వారందరినీ తలచుకొని
మన మానసవీథిని నిలుపుకొని ॥తేనెల॥

ఇంద్రగంటి శ్రీకాంతశర్మ

© SCERT not to be republished


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి



(అ) పాఠంలో ఉన్న చిత్రాన్ని చూసి చిత్రంలో ఎవరెవరున్నారో చెప్పండి.


(ఆ) గేయాన్ని లయబద్ధంగా పాడండి, అభినయించండి.

(ఇ) దేశమాత గురించి మీకు తెలిసిన విషయాలను చెప్పండి.

(ఈ) మీకు తెలిసిన స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు చెప్పండి.


(ఉ) మీకు తెలిసిన నదుల గురించి చెప్పండి.


### II చదవండి




(అ) కింది బొమ్మలను చూడండి. పదాలను చదవండి. అక్షరాలను చదవండి. ఈ అక్షరాలను వర్ణమాల, గుణింతాల చార్టులో గుర్తించండి.



మేఘం



ఝషం



పింఛం


శంఖం


రథం


కంఠం


ఢంకా


ధనువు


సీతాఫలం


భవనం

(ఆ) కింది మహాప్రాణ అక్షరాలను చదవండి. పదాలలో వాటిని గుర్తించండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఖ | ఛ | ఘ | ఝ | థ | ధ | ఫ | భ | ఠ | ఢ |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఘటం | సంఘం | ఘనత | భవనం | ఖగం | పాఠం | ఢంకా |
| ఝషం | ఝరి | రథం | భజన | ఫణి | పాఠశాల | కంఠం |
| పథం | ధనం | ఫలం | కథ | భయం | శంఖం | మేఘం |

© SCERT not to be republished

(ఇ) కింది పట్టికలోని గుణింతాలను చదవండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | కా | కి | కీ | కు | కూ | కె | కే | కై | కొ | కో | కౌ | కం |
| ఖ | ఖా | ఖి | ఖీ | ఖు | ఖూ | ఖె | ఖే | ఖై | ఖొ | ఖో | ఖౌ | ఖం |
| గ | గా | గి | గీ | గు | గూ | గె | గే | గై | గొ | గో | గౌ | గం |
| ఘ | ఘా | ఘి | ఘీ | ఘు | ఘూ | ఘె | ఘే | ఘై | ఘొ | ఘో | ఘౌ | ఘం |
| చ | చా | చి | చీ | చు | చూ | చె | చే | చై | చొ | చో | చౌ | చం |
| ఛ | ఛా | ఛి | ఛీ | ఛు | ఛూ | ఛె | ఛే | ఛై | ఛొ | ఛో | ఛౌ | ఛం |
| జ | జా | జి | జీ | జు | జూ | జె | జే | జై | జొ | జో | జౌ | జం |
| ఝ | ఝా | ఝి | ఝీ | ఝు | ఝూ | ఝె | ఝే | ఝై | ఝొ | ఝో | ఝౌ | ఝం |
| ట | టా | టి | టీ | టు | టూ | టె | టే | టై | టొ | టో | టౌ | టం |
| ఠ | ఠా | ఠి | ఠీ | ఠు | ఠూ | ఠె | ఠే | ఠై | ఠొ | ఠో | ఠౌ | ఠం |
| డ | డా | డి | డీ | డు | డూ | డె | డే | డై | డొ | డో | డౌ | డం |
| ఢ | ఢా | ఢి | ఢీ | ఢు | ఢూ | ఢె | ఢే | ఢై | ఢొ | ఢో | ఢౌ | ఢం |
| త | తా | తి | తీ | తు | తూ | తె | తే | తై | తొ | తో | తౌ | తం |
| థ | థా | థి | థీ | థు | థూ | థె | థే | థై | థొ | థో | థౌ | థం |
| ద | దా | ది | దీ | దు | దూ | దె | దే | దై | దొ | దో | దౌ | దం |
| ధ | ధా | ధి | ధీ | ధు | ధూ | ధె | ధే | ధై | ధొ | ధో | ధౌ | ధం |
| ప | పా | పి | పీ | పు | పూ | పె | పే | పై | పొ | పో | పౌ | పం |
| ఫ | ఫా | ఫి | ఫీ | ఫు | ఫూ | ఫె | ఫే | ఫై | ఫొ | ఫో | ఫౌ | ఫం |
| బ | బా | బి | బీ | బు | బూ | బె | బే | బై | బొ | బో | బౌ | బం |
| భ | భా | భి | భీ | భు | భూ | భె | భే | భై | భొ | భో | భౌ | భం |

© SCERT not to be republished

(ఈ) కింది పదాలను చదవండి. ముందు పేజీలోఉన్న గుణింతాల పట్టికలో ఈ పదాలున్న అక్షరాలకు పట్టికలో "◯" చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| రాముడు | ఖరం | కాశీ | భోజనం |
| గోదావరి | సీతాఫలం | కోతితోక | సైకిలుటైరు |
| మామిడిపండు | గౌరిగౌను | కాకితెలివి | భైరవుడు |
| ఖరీదు | ఖాదీ | రాఖీ | ఖురాను |
| ఘీంకారం | ఘోరం | మేఘం | ఛాయ |
| పింఛం | ఝరి | మిఠాయి | పాఠశాల |
| కఠోరం | ఢాకా | కథానిక | మిథునం |
| రథం | అధికం | ధీరుడు | వధువు |
| ధూపం | తుఫాను | అభినందన | భౌతికం |

(ఉ) కింది పదాలను చదవండి. గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తిస్తూ చదవండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | కరం | – | ఖరం | 6. | డమరు | – | ఢంకా |
| 2. | గంట | – | ఘటం | 7. | కత | – | కథ |
| 3. | మంచం | – | పింఛం | 8. | దయ | – | ధర |
| 4. | జలం | – | ఝరి | 9. | పలక | – | ఫలం |
| 5. | కంటకం | – | కంఠం | 10. | బస | – | సభ |

(ఊ) కింది పేర్లను చదవండి. అందులో మీ స్నేహితుల పేర్లు ఉన్నాయేమో చదివి చూడండి. గుర్తించండి.

| | | |
|---|---|---|
| 1. భీమారావు | 2. రఘు | 3. భారతి |
| 4. భూషణరావు | 5. ఫణీంద్ర | 6. భరణి |
| 7. సింధుజ | 8. ధరణి | 9. మాధురి |
| 10. భవాని | 11. రఫీ | 12. సుభాని |
| 13. భూమిక | 14. నీలకంఠం | 15. సుధారాణి |
| 16. ఖాసిం | 17. లూథరు | 18. నఫీసా |

© SCERT not to be republished

(ఎ) కింది వాక్యాలు చదవండి. ఖ, ఛ, ఠ, ఘ, భ లతో ఉన్న పదాలకు “◯” చుట్టండి.

1. శంకరుడు శంఖం ఊదాడు.
2. నెమలి పింఛం అందంగా ఉంటుంది.
3. కమఠం అంటే తాబేలు.
4. ఆకాశంలో మేఘం ఉంది.
5. సుశీల భైరవుడి కథ చదివింది.

(ఏ) కింది పేరా చదవండి. మహాప్రాణ అక్షరాలు ఉన్న పదాలకు “◯” చుట్టండి.

భారతదేశం విశాలమైనది. ఇది ఆసియా ఖండంలో ఉంది. భరతుడు అనే రాజు ఈ దేశాన్ని పాలించాడు. అందువల్ల మన దేశానికి, భారతదేశం అని పేరు వచ్చింది. మన భూమి వేదభూమి. భిన్న మతాలవారు కుల, మత భేదాలు లేకుండా కలిసిమెలిసి ఉంటారు.

(ఐ) కింది అక్షరాలను కలిపి పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| భా | ష | ఉదా: భాష |
| | మ | ________ |
| | గం | ________ |
| | రతం | ________ |
| | రవి | ________ |

| | | |
|---|---|---|
| భూ | మి | ఉదా: భూమి |
| | తం | ________ |
| | దేవి | ________ |
| | గోళం | ________ |
| | షణం | ________ |

© SCERT not to be republished

## III రాయండి



(అ) కింది అక్షరాలకు గుణింతాలు రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | | | | | | | | | | | | |
| ఖ | | | | | | | | | | | | |
| గ | | | | | | | | | | | | |
| ఘ | | | | | | | | | | | | |
| చ | | | | | | | | | | | | |
| ఛ | | | | | | | | | | | | |
| జ | | | | | | | | | | | | |
| ఝ | | | | | | | | | | | | |
| ట | | | | | | | | | | | | |
| ఠ | | | | | | | | | | | | |
| డ | | | | | | | | | | | | |
| ఢ | | | | | | | | | | | | |
| త | | | | | | | | | | | | |
| థ | | | | | | | | | | | | |
| ద | | | | | | | | | | | | |
| ధ | | | | | | | | | | | | |
| ప | | | | | | | | | | | | |
| ఫ | | | | | | | | | | | | |
| బ | | | | | | | | | | | | |
| భ | | | | | | | | | | | | |

© SCERT not to be republished

(ఆ) కింది గళ్లలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| రా | ను | ఘు | ఘు | బా |
| బు | భ | జ | న | య |
| ఫ | ల | ము | త | భై |
| పా | భో | జ | నం | ర |
| ఠ | శా | వ | ధ | వి |

ఉదా: భజన

______

______

______

______

______

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) కింది సూచనలకు తగిన బొమ్మను గీయండి.

ఆకాశంలో మేఘాలు, వాన కురుస్తున్నట్లు, గొడుగు పట్టుకొని, వెళుతున్న పిల్లలు, చెరువులో ఎగురుతున్న చేపలు.

© SCERT not to be republished

(ఆ) చిత్రానికి రంగులు వేయండి దీన్ని గురించి రాయండి.



## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) ఇతర భాషలలోని దేశభక్తి గీతాలను సేకరించి పాడండి. బృందగానం చేయండి.



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | గేయంలోని చిత్రాల గురించి మాట్లాడగలను. గేయాన్ని రాగంతో పాడగలను. | ఔను / కాదు |
| 2. | గేయాన్ని ధారాళంగా చదవగలను. మహాప్రాణ అక్షరాలున్న పదాలను గేయంలో గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | మహాప్రాణ అక్షరాలుగల పదాలను, చిన్న చిన్న వాక్యాలను చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | నేర్చుకున్న మహాప్రాణ అక్షరాలుగల పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | సూచనలకు తగిన బొమ్మను గీయగలను. | ఔను / కాదు |

© SCERT not to be republished

# శ్రీరాముడు



అయోధ్యా నగరానికి రాజు దశరథుడు. అతనికి నలుగురు కుమారులు. రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు. వీళ్ళలో పెద్దవాడు రాముడు. రాముడి తల్లి కౌసల్య. లక్ష్మణ, శత్రుఘ్నుల తల్లి సుమిత్ర, భరతుడి తల్లి కైకేయి. నలుగురు అన్నదమ్ములూ ఎంతో ప్రేమతో కలిసిమెలిసి ఉండేవాళ్ళు. రాముడు తమ్ముళ్ళపట్ల అమితమైన ప్రేమాభిమానాలు కనబరచేవాడు. వీళ్ళు వశిష్ఠుని దగ్గర మూడు సంవత్సరాలు విద్యాభ్యాసం ముగించుకొని రాజ్యానికి తిరిగి వచ్చారు. విశ్వామిత్రుడి కోరిక మేరకు రాముడు లక్ష్మణుడితో కలసి యాగరక్షణ చేశాడు. విశ్వామిత్రుడి దగ్గర వివిధ అస్త్ర, శస్త్ర విద్యలతో పాటు బల, అతిబల అనే ప్రత్యేక యుద్ధవిద్యలను రాముడు నేర్చాడు. జనక మహారాజు ఆస్థానంలో రాముడు శివధనుస్సును విరిచి సీతను వివాహమాడాడు.

దశరథుడు తన అనంతరం పెద్దవాడైన రాముణ్ణి రాజుగా చెయ్యాలనుకున్నాడు. కాని ఆయన, తన భార్య కైకేయికి, పూర్వం రెండు వరాలు ఇచ్చాడు. వాటి ప్రకారంగా రాముడు వనవాసానికి వెళ్లాడు. తండ్రి మాటను నిలబెట్టడానికి అతను రాజ్యాన్ని వదులుకొని సీతాలక్ష్మణులతో కలసి 14 సంవత్సరాలు వనవాసం చేశాడు.

వనవాస సమయంలో రాముడు ధర్మరక్షణకోసం అనేక మంది రాక్షసులను వధించాడు. ఒకానొక సమయంలో రాక్షస రాజైన రావణుడు సీతాదేవిని అపహరించుకొని పోయాడు. హనుమ, సుగ్రీవ, వానరసేనల సహాయంతో రాముడు చివరికి రావణుణ్ణి సంహరించాడు. బంగారుమయమైన లంకను చూసి లక్ష్మణుడు ఇక్కడే ఉండి రాజ్యపాలన చేద్దామని రాముడితో అన్నాడు. అప్పుడు రాముడు కన్నతల్లి, జన్మభూమి స్వర్గంకంటే గొప్పవని, మన అయోధ్యకే తిరిగి పోదామని అన్నాడు. ఈ విధంగా రాముడు తన మాతృదేశభక్తిని చాటాడు. లంకారాజ్యానికి విభీషణుణ్ణి రాజుగా చేసి అయోధ్యకు తిరిగి వచ్చాడు.


రాముడు అయోధ్యకు రాజుగా పట్టాభిషిక్తుడయ్యాడు. తన కర్తవ్య పాలనకోసం ఎన్ని త్యాగాలు చేయవలసి వచ్చినా, ఎంతటి దుఃఖాన్ని అనుభవించవలసివచ్చినా అతను చలించలేదు. తన జీవనవిధానంద్వారా ఉన్నతంగా ఎలా జీవించాలో ఆచరించి చూపాడు. ప్రజారంజకంగా పరిపాలించి తన రాజ్యానికి 'రామరాజ్యం' అన్న పేరు వచ్చేటట్లు చేశాడు.

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

# యూనిట్ 3 12. పాలపిట్ట - సజ్జకంకి



మా ఊరి చెరువుగట్టుమీద ఒక చెట్టు ఉంది. ఆ చెట్టుమీద ఒక పాలపిట్ట గూడు కట్టుకొని ఉంది. దాని పిల్లలు నాలుగు బుజ్జిపిట్టలు. ఆ బుజ్జిపిట్టలు చూడముచ్చటగా ఉంటాయి. వాటి అచ్చటా ముచ్చటా చూసుకొంటూ పాలపిట్ట సంతోషంగా ఉండేది. ఆ చెట్టు పక్కనే ఒక సజ్జచేను ఉంది.

ఒకనాడు ఆ సజ్జకంకిని తెచ్చింది పాలపిట్ట. తన బుజ్జిపిట్టలకు పెట్టింది. కానీ ఆ సజ్జగింజలు చాలా గట్టిగా ఉన్నాయి. బుజ్జిపిట్టలు తినలేకపోయాయి. ఒకరోజు అనుకోకుండా సజ్జకంకి జారి చెట్టుకింద ఉన్న మంటలో పడింది. మంట ఆరిపోయాక పాలపిట్ట సజ్జకంకిని తీసి గింజలను బుజ్జిపిట్టలకు పెట్టింది. అవి కరకరలాడుతూ రుచిగా ఉండేసరికి బుజ్జిపిట్టలు లొట్టలువేసుకొంటూ ఆరగించాయి. అప్పుడు పాలపిట్ట ఇంతకాలం పచ్చిగింజలు తిన్నా ఇంత రుచిగా లేవు. కాల్చి తింటేనే రుచిగా ఉంటాయని అనుకుంది. ఓహో! అందుకేనేమో ఈ మనుషులు వేరుసెనగ గింజలు వేయించుకొని తింటారని అనుకుంది.





## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి











(అ) పాఠంలో ఉన్న చిత్రం చూసి దానిలో ఏమేమి ఉన్నాయో చెప్పండి.

(ఆ) మీకు సజ్జకంకులు ఇష్టమేనా? ఇంకా ఏమేమి ఇష్టం?


(ఇ) పక్షులలో మీకు ఏ పక్షులు ఇష్టం? ఎందుకు?

(ఈ) కింది చిత్రాలు చూడండి. చిత్రాల గురించి మాట్లాడండి.

| | | | | |
|---|---|---|---|---|
|  |  |  |  |  |
| చెట్టు | పుట్ట | పిట్ట | పెట్టె | బుట్ట |
|  |  |  |  |  |
| సజ్జకంకి | గజ్జెలు | బజ్జీలు | బుజ్జిపాప | దర్జీ |
|  |  |  |  |  |
| నిచ్చెన | కుచ్చులజడ | రచ్చబండ | పిచ్చుక | పుచ్చకాయ |

© SCERT not to be republished

### II చదవండి



(అ) ఙ, ఞ, ఛ ఒత్తులున్న అక్షరాలు చేరిన పదాలను పాఠంలో గుర్తించండి. "◯" చుట్టండి.

(ఆ) కింది పదాలు చదవండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అట్ట | గట్టి | చెట్టు | సజ్జ | బుజ్జాయి | మచ్చ | పుచ్చకాయ |
| కట్ట | మట్టి | కట్టెలు | మజ్జిగ | బజ్జీలు | పచ్చిక | పిచ్చి |
| తట్ట | ఉట్టి | పట్టాలు | గుజ్జు | గజ్జెలు | కుచ్చులు | పిచ్చుక |
| బట్ట | పుట్టి | పొట్టేలు | బుజ్జి | కజ్జికాయ | నిచ్చెన | చిచ్చు |

(ఇ) కింది వాక్యాలు చదవండి.

1. బుజ్జిపాప కాలికి గజ్జెలు కట్టింది.
2. పిచ్చుక చెట్టుపైన గూడు కట్టింది.
3. పచ్చని పంటచేలో బుజ్జిమేక ఉంది.
4. నాకు మిరపకాయ బజ్జీలంటే ఇష్టం.
5. వేపచెట్టుమీద తేనెతుట్టె ఉంది.

## III రాయండి



(అ) కింది ఒత్తు అక్షరాలను చదవండి. వాటి గుణింతాలు రాయండి.

| | ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| చ | చ | చా | చి | చీ | చు | చూ | చె | చే | చై | చొ | చో | చౌ | చం |
| చ | చ్చ | చ్చా | | | | | | | | | | | |
| జ | జ | జా | జి | జీ | జు | జూ | జె | జే | జై | జొ | జో | జౌ | జం |
| జ | జ్జ | జ్జా | | | | | | | | | | | |
| ట | ట | టా | టి | టీ | టు | టూ | టె | టే | టై | టొ | టో | టౌ | టం |
| ట | ట్ట | ట్టా | | | | | | | | | | | |

© SCERT not to be republished

(ఆ) ‘ ్ట, ్జ, ్చ ’ ఒత్తులను సరైన చోట చేర్చి చదవండి. రాయండి.

ఉదా: చీపురు కట – చీపురు కట్ట

| | | | |
|---|---|---|---|
| పాలపిట | – | చెటాపటాలు | – |
| వేపచెటు | – | తేనెపటు | – |
| కాలిగజె | – | గచకాయ | – |
| బుజిపాప | – | రచబండ | – |
| సజచేను | – | బచలికూర | – |
| మామిడి గుజు | – | పచనిపైరు | – |

(ఇ) కింది పదాలను చదవండి. తేడాను గమనించండి.

ఇషం – ఇష్టం    ఖరు – ఖర్చు    దరీ – దర్జీ

**(ఈ) కింది పదాలకు గీతగీసిన అక్షరానికి 'ట' ఒత్తు చేర్చి చదవండి. రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా: | ఇష | – | ఇష్టం | పుషి | – |
| | కషం | – | | పోసాఫీసు | – |
| | నషం | – | | దుషుడు | – |

**(ఉ) కింది గీత గీసిన అక్షరాలకు 'చ' ఒత్తు చేర్చి చదవండి. రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా: | ఖరు | – | ఖర్చు | మారి | – |
| | అరన | – | | చరి | – |
| | కురీ | – | | మిరి | – |

**(ఊ) కింది గీతగీసిన అక్షరాలకు 'జ' ఒత్తు చేర్చి చదవండి. రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా: | దరీ | – | దర్జీ | దరా | – |
| | ఆరన | – | | గరన | – |

**(ఎ) కింది వాక్యాలలో కొన్ని మాటలకు ఒత్తులు లోపించాయి. వాటిని చేర్చి చదవండి. రాయండి.**

1. మంది పెరిగితే మజిగ పలచన.

_______________________________

2. పదో తరగతి పరీక్షలు మారిలో జరుగుతాయి.

_______________________________

3. రంగాపురంలో పోసాఫీసు ఉంది.

_______________________________

4. తాత కురీ విరిగిపోయింది.

_______________________________

5. పిచుక లంటేను, పాలపిట లంటేను నాకు ఇషం.

_______________________________

© SCERT not to be republished


## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) చెట్టుబొమ్మ గీయండి. చెట్టుకు పండ్లు వేయండి. చెట్టు కొమ్మలపైన చిలక బొమ్మ గీయండి. రంగులు వేయండి. దాన్ని గురించి రాయండి.

©SCERT not to be republished

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) పాఠంలోని బొమ్మలకు పదాలను ఇతర భాషలలో చెప్పండి. రాయండి.



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పాఠంలో ఉన్న చిత్రాన్ని గురించి మాట్లాడగలను. కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను. ్ట, ్జ, ్చ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను పాఠంలో గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | ్ట, ్జ, ్చ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను, వాక్యాలను చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | ్ట, ్జ, ్చ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | సూచనలకు తగిన బొమ్మను గీయగలను. | ఔను / కాదు |
| 6. | పాఠంలో నేర్చుకున్న పదాలను ఇతర భాషలలో చెప్పగలను, రాయగలను. | ఔను / కాదు |

# యూనిట్ 3 13. సర్కస్‌కుక్క

మా కుక్క పేరు టామీ. చాలా అల్లరి చేస్తుంది. ఒకరోజున దాన్ని నేను సర్కస్‌కు తీసుకువెళ్లాను. అది అక్కడ ఒక రింగులోంచి పిల్లి దూకడం చూసింది. తనలాంటి కుక్క ముందుకాళ్ళు పైకి పెట్టి వెనుక రెండు కాళ్ళతో నడవడం చూసింది. ఇంకో కుక్క, పిల్లిమొగ్గలు వేయడం చూసింది. టామీకి సర్కస్ భలే నచ్చింది.

ఇద్దరమూ ఇంటికి వచ్చాం. టామీకి ఆ సర్కస్‌కుక్క చేసిన పిల్లిమొగ్గలు జ్ఞాపకం వచ్చాయనుకుంటా. అది కూడా పిల్లిమొగ్గలు వేయడం మొదలెట్టింది. ఒక పిల్లిమొగ్గ వేయగానే జారి, పక్కనే ఉన్న గాజుజగ్గుమీద పడింది. నీళ్ళజగ్గు భళ్ళున కింద పడి పగిలి ముక్కలైంది. టామీకి చాలా భయమేసింది. అరే, ఇలా ఇంట్లో కాకుండా బయటైతే బాగుంటుందని అనుకుంది. వెంటనే బయటికి వెళ్లింది. నేనూ తనతో బయటికి వెళ్లా. బయటికి వెళ్ళిన వెంటనే టామీ మళ్ళీ పిల్లిమొగ్గలువేసింది. ఈసారి ఫరవాలేదు కొంచెం వేయగలిగింది. టామీకి ఎక్కడలేని ఆనందం కలిగింది. అలా పల్టీలు కొడుతూ ఉల్లాసంగా ఎగురుతూ ఆనందంగా తోక ఊపింది. నేను ఆనందంతో చప్పట్లు కొట్టాను.






## ఇవి చేయండి



### I వినండి – మాట్లాడండి



(అ) చిత్రాన్ని చూడండి. ఏం జరుగుతూందో చెప్పండి.


(ఆ) నీకు కుక్కపిల్ల దొరికితే ఏం చేస్తావు?

(ఇ) మీరు చూసిన సర్కస్‌ను గురించి చెప్పండి.


(ఈ) కింది చిత్రాలు చూడండి. చిత్రాల గురించి మాట్లాడండి.



కుక్క




మొక్క



చిక్కుడు




చెరకు ముక్క



మొగ్గలు



జగ్గు




మగ్గు





అగ్గిపెట్టె




పిల్లి



బల్లి



బల్ల



జల్లెడ



కళ్ళు



కాళ్ళు



గొళ్ళెం



పళ్ళెం

© SCERT not to be republished

## II చదవండి




(అ) కింది పదాలను చదవండి.

| | | | |
|---|---|---|---|
| అక్క | చక్కెర | మొగ్గ | జగ్గు |
| ముక్క | చెక్కు | బుగ్గ | సిగ్గు |
| కుక్క | ముక్కు | రగ్గు | అగ్గి |
| నక్క | తొక్క | దగ్గు | బుగ్గి |
| రెక్క | రొక్కం | మగ్గు | గుగ్గిలం |
| చెక్క | చిక్కుడు | నిగ్గు | పగ్గం |

| | | | | |
|---|---|---|---|---|
| బల్ల | మల్లె | జల్లెడ | కళ్ళు | కుళ్ళు |
| పుల్ల | పల్లె | చెల్లెలు | కాళ్ళు | గూళ్ళు |
| బల్లి | ముల్లు | మల్లెలు | బళ్ళు | పెళ్ళి |
| పిల్లి | తెల్లని | పల్లీలు | పళ్ళు | కిళ్ళీ |
| తల్లి | ఎల్లలు | చిల్లులు | గుళ్ళు | రోళ్ళు |
| చెల్లి | అల్లరి | హరివిల్లు | | |

(ఆ) కింది వాక్యాలను చదవండి.



జయంతి ముగ్గులు పెట్టింది.

రాధచెల్లి పెళ్ళి పల్లెలో జరుగుతుంది.

మల్లేశ్ కాలికి ముల్లు గుచ్చుకుంది.

రవి వాళ్ళ పెరట్లో చాలా చిక్కుడుకాయలు కాశాయి.

దగ్గగా దగ్గగా జగ్గయ్య తాత కళ్ళలో నీళ్ళు వచ్చాయి.

(ఇ) పాఠంలోని ్క, ్గ, ్ల, ్ళ ఒత్తులున్న అక్షరాలు గల పదాలకు సున్న చుట్టండి.

© SCERT not to be republished

## III రాయండి



**(అ) కింది ఒత్తు అక్షరాల గుణింతాలను రాయండి. చదవండి.**

| | ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | క | కా | కి | కీ | కు | కూ | కె | కే | కై | కొ | కో | కౌ | కం |
| క | క్క | క్కా | | | | | | | | | | | |
| గ | గ | గా | గి | గీ | గు | గూ | గె | గే | గై | గొ | గో | గౌ | గం |
| గ | గ్గ | గ్గా | | | | | | | | | | | |
| ల | ల | లా | లి | లీ | లు | లూ | లె | లే | లై | లొ | లో | లౌ | లం |
| ల | ల్ల | | | | | | | | | | | | |
| ళ | ళ | ళా | ళి | ళీ | ళు | ళూ | ళె | ళే | ళై | ళొ | ళో | ళౌ | ళం |
| ళ | ళ్ళ | | | | | | | | | | | | |

© SCERT not to be republished

**(ఆ) కింది పదాలకు సరైన ఒత్తునుంచి చదవండి. రాయండి.**

ఉదా: అగిపుల – అగ్గిపుల్ల

బొగులబుట –

అలరిపిలి –

కాటుకకళు –

టకరినక –

చకనిముగు –

నలనిరగు –

**(ఇ) కింది పదాలలో గీతగీసిన అక్షరాల తేడాను గమనించండి. చదవండి.**

ఉదా: చిటా – చిట్కా    దుర – దుర్గ    వడు – వడ్లు

**(ఈ) కింది పదాలను చదవండి.**

నమస్కారం దర్గా వడ్లు గుడ్లగూబ స్కౌటు మార్గం

కార్లు మాట్లాడటం వీడ్కోలు వర్గం అట్లు నోట్లు

| | | | |
|---|---|---|---|
| ఖడ్గమృగం | అసెంబ్లీ | మర్కటం | దుర్గుణం |
| ఎడ్లబండి | గోల్కొండ | అనర్గళం | ఆంగ్లేయులు |
| జట్కాబండి | మార్గశిరం | ఇంగ్లాండు | ఆంగ్లం |

**(ఉ) కింది వాక్యాలలో మాటలకు ఒత్తులు లోపించాయి. సరైనచోట ఒత్తులను చేర్చి చదవండి. రాయండి.**

1. దుర జటాబండి ఎకి నలొండ వెళింది.
2. నీరజ చాలా అలరి పిల.
3. ఏదైనా విషయం గురించి బాగా తెలిసినపుడు అనరళంగా మాటాడగలం.
4. టకరినక ఎకడ. అదిగో ఈ మారంగుండా పోయింది.

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



**(అ) కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.**



## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



**(అ) కింది పదాలను చదవండి. ఇలా ప్రాసపదాలను ఇతర భాషల్లో చెప్పండి. రాయండి.**

బల్లి పిల్లి

చెల్లి తల్లి



## నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పాఠంలోని చిత్రం గురించి మాట్లాడగలను. కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను. ్క, ్గ, ్ల, ్ళ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను పాఠంలో గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | ్క, ్గ, ్ల, ్ళ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను, చిన్న చిన్న వాక్యాలను చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | ్క, ్గ, ్ల, ్ళ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను చిన్న చిన్న వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | బొమ్మ గీసి రంగులు వేసి దాని పేరు రాయగలను. | ఔను / కాదు |

© SCERT not to be republished

యూనిట్ 3

# 14. అత్త బహుమతి

ఆ రోజు శీను పుట్టిన రోజు. వాళ్లమ్మ శీనుకు లడ్డూలు చేసిపెట్టింది. శీను కొత్త చొక్కా వేసుకున్నాడు. శీనువాళ్ల నాన్న బుట్టెడు బత్తాయి పళ్ళు, చాక్లెట్లు తెచ్చాడు. అమ్మ చేసిన లడ్డూలు ఇంట్లోవాళ్లకి పంచాడు. స్నేహితులకు, టీచర్లకు లడ్డూలు, పళ్ళు, చాక్లెట్లు ఇద్దామని పాఠశాలకు బయలుదేరాడు.

శీను స్కూలు చేరాడు. తన తరగతిలోని పిల్లలకు చాక్లెట్లు పంచాడు. టీచర్లకు ఒక లడ్డు, ఒక బత్తాయి పండు ఇచ్చాడు. తన స్నేహితులు కొంతమంది కబడ్డీ ఆడుతుంటే అక్కడికి వెళ్లాడు. వాళ్లకి కూడా చాక్లెట్లు ఇచ్చాడు. అందరూ శీనుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పారు.

శీను ఇంటికి తిరిగి వచ్చాడు. శీను వాళ్ళ అత్త ఒక క్రికెట్ బ్యాట్ శీనుకు బహుమతిగా ఇచ్చింది. శీనుకు వాళ్ళ



బాబాయ్ అద్దాలపెట్టెలో ఉన్న ఆంజనేయస్వామి బొమ్మను కానుకగా ఇచ్చాడు. శీను చుట్టుపక్కల ఉన్న పిల్లలందరూ సాయంత్రం శీను ఇంటికి వచ్చారు. శీను కేక్ కోసి అందరికీ పంచాడు. ఆ రోజంతా చాలా ఆనందంగా గడిచింది. అన్నింటికన్నా అత్త ఇచ్చిన బహుమతి శీనుకు చాలా నచ్చింది.

© SCERT not to be republished



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి



(అ) పాఠంలో ఉన్న చిత్రంలో ఎవరెవరున్నారు? వాళ్ళు ఏం మాట్లాడుకుంటున్నారు?


(ఆ) పాఠంలో ఉన్న చిత్రంలో అబ్బాయికి ఆమె ఏమి ఇస్తూ ఉంది? ఎందుకు ఇస్తూ ఉంది?

(ఇ) మీకు ఎవరైనా ఏదైనా వస్తువులు ఇస్తే మీరు ఏమి చేస్తారు?

(ఈ) కింది బొమ్మలు చూడండి. వాటిని గురించి మాట్లాడండి.


గుడ్డు



లడ్డు


గడ్డపార


తెడ్డు


నత్త



కత్తి


సుత్తి


కత్తెర


గద్ద


అద్దం


మద్దెల


ముద్దబంతి


కన్ను


జొన్నకంకి


దున్నపోతు



పన్నెండు

© SCERT not to be republished

## II చదవండి



### (అ) కింది పదాలను చదవండి.

| | | | | |
|---|---|---|---|---|
| గడ్డ | గడ్డి | అత్త | కత్తి | కత్తెర |
| బిడ్డ | దొడ్డి | నత్త | సుత్తి | విత్తనాలు |
| అడ్డం | లడ్డు | చెత్త | నత్తి | ఉత్తరం |
| తెడ్డు | గుడ్డలు | గిత్త | తిత్తి | బత్తాయి |
| గొడ్డు | జిడ్డు | చిత్తుకాగితం | పత్తి | గుత్తివంకాయ |
| ఒడ్డాణం | బొడ్డు | మత్తు | అన్న | జొన్న |
| సుద్ద | పెద్ద | పొత్తు | నాన్న | గిన్నె |
| ముద్ద | హద్దు | ఎత్తు | చిన్న | సున్నం |
| ముద్దు | మద్దెల | మన్ను | కన్ను | పొన్నూరు |
| మొద్దు | ముద్దబంతి | వెన్న | వెన్ను | పన్నెండు |
| పెద్ద అద్దం | దుద్దులు | పన్ను | వెన్నెల | పెన్నానది |



© SCERT not to be republished

### (ఆ) కింది వాక్యాలను చదవండి.

1. దర్జీ గుడ్డలను కత్తెరతో కత్తిరించాడు.
2. ముద్దులొలికే పాప అద్దాల పరికిణీ కట్టుకొని ఒడ్డాణం పెట్టింది.
3. పున్నమి వెన్నెల ఎంతో బాగుంటుంది.
4. అత్త అద్దంముందు కూర్చుని చెవిదుద్దులు పెట్టుకుంటూంది
5. నాన్న ఉత్తరం వేయడానికి పోస్టాఫీసుకు వెళ్లాడు.

### (ఇ) పాఠంలోని ‘ ్డ, ్ద, ్త, ్న ’ ఒత్తు పదాలను గుర్తించి గీత గీయండి. అలాంటివి మరికొన్ని రాయండి.

## III రాయండి



(అ) కింది ఒత్తు అక్షరాల గుణింతాలను చదవండి. రాయండి.

| | ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| డ | డ | డా | డి | డీ | డు | డూ | డె | డే | డై | డొ | డో | డౌ | డం |
| డ | డ్డ | డ్డా | | | | | | | | | | | |
| త | త | తా | తి | తీ | తు | తూ | తె | తే | తై | తొ | తో | తౌ | తం |
| త | త్త | త్తా | త్తి | | | | | | | | | | |
| ద | ద | దా | ది | దీ | దు | దూ | దె | దే | దై | దొ | దో | దౌ | దం |
| ద | ద్ద | | | | | | | | | | | | |
| న | న | నా | ని | నీ | ను | నూ | నె | నే | నై | నొ | నో | నౌ | నం |
| న | న్న | | | | | | | | | | | | |

© SCERT not to be republished

(ఆ) కింది పదాలకు సరైన ఒత్తును చేర్చి రాయండి. చదవండి.

ఉదా: అడం – అడ్డం    పెదమిదె – పెద్దమిద్దె

బాతుగుడు –    మదెలమోత –

నతనడక –    పునమి వెనెల –

అతఉతరం –    కనతలి –

(ఇ) కింది పదాలను చదవండి. గీత గీసిన అక్షరాల తేడాను గమనించండి.

<u>సా</u>నం – <u>స్నా</u>నం    బో<u>రు</u> – బో<u>ర్డు</u>

శ<u>బ</u>ం – శ<u>బ్ద</u>ం    వా<u>ర</u> – వా<u>ర్త</u>

ఈ) కింది పదాలను చదవండి.

ప్రశ్న వార్త మర్దన ఆర్డరు స్నానం కీర్తన గార్దభం బార్డరు
స్నేహం భర్త శబ్దం బోర్డు ప్రయత్నం ఆర్తి గార్డు రత్నాలు
నర్తన కార్డు పట్నం పుస్తెలు రాట్నం పుస్తకం వార్త సూత్రం

(ఉ) కింది పేరా చదవండి. ఒత్తులు లోపించిన చోట ఒత్తులు ఉంచి తిరిగి రాయండి.

మంథని గామం దగ్గర గోదావరి ఒడున రామాలయం ఉంది. ఆ దేవాలయంలో రాముడి పెళి జరుగుతుంది. చుటుపక్కల ఊళ నుండి ఎందరో వచ్చారు. పళు, పూలు పటుకొచ్చారు. రాముడి పెళి వైభవంగా జరిగింది.

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) మీ వివరాలు చెప్పండి. రాయండి.

నీ పేరు :

నువ్వు పుట్టిన తేది :

ఏ వారం :

ఏ నెల :

ఏ సంవత్సరం :

ఇప్పుడు నీ వయస్సు :

చదువుతున్న తరగతి :

అమ్మ పేరు :

నాన్న పేరు :

నీకిష్టమైన ఆట :


నీకిష్టమైన రంగు :

నీకిష్టమైన పువ్వు :

నీకిష్టమైన పండు :

©SCERT not to be republished

(ఆ) కింది గేయం చదవండి. మీరూ పొడిగించండి. రాయండి.



నాన్న అంగడికి పోయాడు
తీయటి బెల్లం తెచ్చాడు
అమ్మ పిండితో కలిపింది
బెల్లం కుడుములు చేసింది
అక్కకు, నాకు పెట్టింది
అన్నకు, చెల్లికి దాచింది
మామయ్య ఇంటికి వచ్చాడు
మామిడిపళ్ళు తెచ్చాడు

. . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . .

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) మీ స్నేహితుడి పుట్టిన రోజుకు శుభాకాంక్షలు ఏ ఏ భాషల్లో ఎలా తెలియజేస్తారో చెప్పండి.

(ఆ) మీ స్నేహితుల పేర్లు, వాళ్ళు పుట్టిన తేదీలు, వాళ్ళ వయస్సులు రాయండి.

| స్నేహితురాలి / స్నేహితుడి పేరు | పుట్టిన తేదీ | వయస్సు |
|---|---|---|
| | | |



### నేనివి చేయగలనా?



1. పాఠంలో ఉన్న చిత్రాన్ని గురించి మాట్లాడగలను. కథను సొంతమాటల్లో చెప్పగలను. ఔను / కాదు
2. పాఠాన్ని ధారాళంగా చదవగలను. '్డ' '్ద' ్ఝ ్మ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను గుర్తించగలను. ఔను / కాదు
3. '్డ' '్ద' ్ఝ ్మ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను, చిన్న చిన్న వాక్యాలను చదవగలను, రాయగలను. ఔను / కాదు
4. '్డ' '్ద' ్ఝ ్మ ఒత్తులున్న అక్షరాలు గల పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. ఔను / కాదు
5. గేయాన్ని పొడిగించి రాయగలను. ఔను / కాదు

© SCERT not to be republished

యూనిట్ 3

# షర్బత్

చదువు - ఆనందించు

సలీమా, కమల షర్బత్ చేయాలనుకున్నారు. సలీమా పంచదార, జగ్గుతో నీళ్లు, నిమ్మరసం తెచ్చింది.

కమల ఐస్‌ముక్కలు తెచ్చింది. నీళ్లలో నిమ్మరసం పోసి, పంచదార వేసి గరిటెతో బాగా కలిపారు. ఐస్‌ముక్కలు వేసి కరిగేవరకు ఆగారు.

షర్బత్‌ను గ్లాసుల్లో పోసుకొని తాగుతున్నారు. కమల చేతులు ఊపుతూ కబుర్లు చెబుతున్నది.

ఆమె గ్లాసుకు చెయ్యి తగిలి షర్బత్ కిందికి ఒలికింది.

"అయ్యో!" అని సలీమా తన గ్లాసులోని షర్బత్ కొంచెం ఇంకొక గ్లాసులోకి వంపి కమలకు ఇచ్చింది.

కమల కిందపడ్డ షర్బత్‌ను చూసింది. " అరే! మేఘంలా ఉందే!" అన్నది.

సలీమా దాన్ని చెరిపి సూర్యుడిలా చేసింది. కమల దాన్ని చేపలాగ, పువ్వులాగ, గాలిపటంలాగ చేసింది.

సలీమా దానికి తోక పెట్టాలంటూ కిందపడిన షర్బత్తును పొడుగ్గా లాగింది.

దీన్ని తమ స్నేహితురాలు మమతకు చూపాలనుకున్నారు. మమతను పిలుచుకురావడానికి వెళ్లారు.

నల్లపిల్లి వచ్చింది. కింద పడ్డ షర్బత్తును చూసింది. మొత్తం నాకేసింది. బుద్ధిగా మూలకు చేరింది.

సలీమా, కమల, మమత వచ్చారు. "అరే షర్బత్ ఏమైంది"దని చూశారు. మూలన ఉన్న నల్లపిల్లిని చూశారు.

విషయం అర్థమైంది. "అమ్మదొంగా!" అంటూ పిల్లిని చేతుల్లోకి తీసుకొన్నారు.

© SCERT not to be republished

# యూనిట్ 3 15. కుందేలు తెలివి

కుందేలు ఒకరోజు ఊరికి బయలుదేరింది. దారిలో సింహం ఎదురైంది. కుందేలు అదిరిపడింది; తప్పించుకోబోయింది. “ఆగు! నిన్ను వదిలిపెట్టను,” అంది సింహం కోపంగా. కుందేలు గజగజ వణికింది. “నన్ను వదిలిపెట్టండి,” అని వేడుకుంది. “అయితే నేనడిగే పొడుపుకథకు విడుపు చెప్పు; వదిలిపెడతాను,” అంది. భయపడుతూనే “సరే!” అంది కుందేలు. సింహం ప్రశ్నలు అడగడం మొదలుపెట్టింది.

సింహం : తెల్లటి పొలంలో నల్లటి విత్తనాలు, చేత్తో చల్లుతారు, నోటితో ఏరుతారు. ఏమిటవి?

కుందేలు : అక్షరాలు.

సింహం : చెయ్యని కుండ, పొయ్యని నీళ్లు, వెయ్యని సున్నం, తియ్యగనుండు. అదేమిటి?

కుందేలు : కొబ్బరికాయ.

సింహం : అడవిలో పుట్టింది, అడవిలో పెరిగింది, మా ఇంటికొచ్చింది, తైతక్కలాడింది. ఏమిటో చెప్పు?



కుందేలు : అబ్బో! చాలా తికమకగా అడుగుతున్నారు. కష్టం, ప్రభూ!

సింహం : తోక ఉంటుంది, జంతువు కాదు. ఆకాశంలో ఎగురుతుంది, విమానం కాదు. ఏమిటో చెప్పు.

కుందేలు : గాలిపటం.

సింహం : తండ్రి గరగర, తల్లి పీచుపీచు, బిడ్డలు రత్నమాణిక్యాలు, మనుమలు బొమ్మరాళ్ళు. ఏమిటది?

కుందేలు : పనసపండు.

సింహం : అంతులేని చెట్టుకు అరవై కొమ్మలు, కొమ్మ కొమ్మకు కోటిపూలు, అన్ని పువ్వుల్లో రెండే రెండు కాయలు ఏమిటో చెప్పు.

కుందేలు : ఆకాశం, నక్షత్రాలు, సూర్యుడు, చంద్రుడు ప్రభూ!

సింహం : చిన్నదానివైనా చాలా తెలివిగా జవాబులు చెప్పావు. నిన్ను వదిలేస్తున్నా; వెళ్లు.



“హమ్మయ్య! తప్పించుకున్నాను” అంటూ కుందేలు అక్కడినుంచి పరుగులు తీసింది.

© SCERT not to be republished



## ఇవి చేయండి



### I వినండి – మాట్లాడండి






(అ) పాఠంలో ఉన్న బొమ్మలో కుందేలు, సింహం ఏం మాట్లాడుకుంటున్నాయో చెప్పండి.

(ఇ) పాఠంలో ఉన్న కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

(ఈ) కుందేలు స్థానంలో మీరుంటే ఏమి చేస్తారో ఊహించి చెప్పండి.

(ఉ) కింది బొమ్మలు చూడండి. వాటిని గురించి మాట్లాడండి.

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| కప్ప | చెప్పులు | కప్పు | చిప్పలు |
|  |  |  |  |
| కొబ్బరికాయ | డబ్బా | డబ్బు | సబ్బు |
|  |  |  |  |
| అమ్మ | బొమ్మ | కొమ్మ | తుమ్మెద |
|  |  |  |  |
| రొయ్య | ఉయ్యాల | పొయ్యి | నుయ్యి |

© SCERT not to be republished

## II చదవండి



**(అ) కింది పదాలను చదవండి.**

| | | | | |
|---|---|---|---|---|
| కప్ప | పప్పు | కప్పం | కొబ్బరి | కొబ్బరాకులు |
| చిప్ప | అప్పు | ఉప్పెన | డబ్బా | అరబ్బుదేశం |
| గొప్ప | కొప్పు | తప్పెట | సబ్బు | మబ్బు |
| చెప్పు | కప్పీ | మొప్పలు | జబ్బు | దిబ్బరొట్టె |
| దప్పిక | డప్పు | అప్పుడు | అయ్య | చెయ్యి |
| అమ్మ | తుమ్ము | తమ్ముడు | కొయ్య | వెయ్యి |
| బొమ్మ | కొమ్ము | గుమ్మడి | రొయ్య | నెయ్యి |
| కొమ్మ | రొమ్ము | అమ్మాయి | పెయ్య | పొయ్యి |
| రెమ్మ | కమ్మరి | చిమ్మచీకటి | గొయ్యి | నుయ్యి |
| కమ్మ | కుమ్మరి | తాటికమ్మ | | |

**(ఆ) కింది వాక్యాలను చదవండి.**

1. కొయ్యబొమ్మా, కొయ్యబొమ్మా
కొలువుదీరిన కొయ్య బొమ్మా,
కమ్మనైన పాటలతో
గమ్మత్తైన ఆటలతో
అలరించే ఆటబొమ్మ.



2. అబ్బో అబ్బో సబ్బుబిళ్ళ
డబ్బులు పెడితే దొరికే బిళ్ళ
అప్పయ్య తెచ్చిన గొప్పబిళ్ళ
మురికిని పోగొట్టే బిళ్ళ

**(ఇ) పాఠంలోని ' ్ప, ్బ, ్మ, ్య ' ఒత్తులున్న అక్షరాలు గల పదాలను గుర్తించి గీత గీయండి. అలాంటివి మరి కొన్ని రాయండి.**

© SCERT not to be republished

## III రాయండి



(అ) కింది ఒత్తు అక్షరాల గుణింతాలను చదవండి. రాయండి.

| | ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప | ప | పా | పి | పీ | పు | పూ | పె | పే | పై | పొ | పో | పౌ | పం |
| ప | ప్ప | | | | | | | | | | | | |
| బ | బ | బా | బి | బీ | బు | బూ | బె | బే | బై | బొ | బో | బౌ | బం |
| బ | బ్బ | | | | | | | | | | | | |
| మ | మ | మా | మి | మీ | ము | మూ | మె | మే | మై | మొ | మో | మౌ | మం |
| మ | మ్మ | | | | | | | | | | | | |
| య | య | యా | యి | యీ | యు | యూ | యె | యే | యై | యొ | యో | యౌ | యం |
| య | య్య | | | | | | | | | | | | |

©SCERT not to be republished

(ఆ) '్ప, ్బ, ్మ, ్య' ఒత్తులను సరైన చోట చేర్చి రాయండి.

కొబరినీళు – గోపలు చెపకు –
అబాయిపెళి – అమ కమని పాట –
డబారేకులు – వియాలవారి కయాలు –
మిరియాల అపడం – రుబురోలులో బియం –

(ఇ) కింది పదాలను చదవండి. గీతగీసిన అక్షరాల తేడాను గమనించండి.

ఉదా: కరూరం – కర్పూరం  కారికుడు – కార్మికుడు
జరనీ – జర్మనీ  విద – విద్య

(ఈ) కింది పదాలను, వాక్యాలను చదవండి.

నేర్పు  తర్పణం  నిర్భయం  ఓర్పు  ఆర్భాటం
తూర్పు  సమర్పణ  నిర్బంధం  అద్భుతం  దర్పణం

| | | | | |
|---|---|---|---|---|
| సమయస్ఫూర్తి | గర్భగుడి | అర్భకుడు | పాన్పు | కర్పూరం |
| సందర్భం | లక్ష్మి | కార్మికుడు | శిష్యుడు | విద్య |
| నిర్మల | శర్మ | త్యాగం | సఖ్యత | తీర్మానం |
| చార్మినారు | వ్యాధి | తథ్యం | నిర్మాణం | జన్మభూమి |
| ధైర్యం | సామాన్యం | సన్మానం | పద్మావతి | శౌర్యం |

**(ఉ) ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. కుందేలు ఎలాంటిది? కుందేలు గురించి 5 వాక్యాలు రాయండి.
2. "సింహం" కుందేలును ఏఏ పొడుపు కథలు అడిగింది?
3. మీకుతెలిసిన మరికొన్ని పొడుపు కథలు రాయండి.

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



**(అ) పాఠంలోని సంభాషణను కథ రూపంలో రాయండి.**

©SCERT not to be republished

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



**(అ) పాఠంలో పొడుపు కథలు చదివారు కదా! ఇలా మరికొన్ని పొడుపు కథలను సేకరించి రాయండి. వాటి గురించి చెప్పండి.**



## నేనివి చేయగలనా?




| | | |
|---|---|---|
| 1. | పాఠం చిత్రం గురించి మాట్లాడగలను. కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠంలోని సంభాషణను ధారాళంగా చదవగలను. ్మ, ్భ, ర్, ్య ఒత్తుల పదాలను పాఠంలో గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | ్మ, ్భ, ర్, ్య ఒత్తుల పదాలను, వాక్యాలను చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | ్మ, ్భ, ర్, ్య ఒత్తుల పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | పాఠంలోని సంభాషణను కథ రూపంలో రాయగలను. | ఔను / కాదు |

# యూనిట్ 4 16. చందమామలో అవ్వ

అనగనగా ఒక గ్రామంలో పెద్ద మర్రిచెట్టు ఉండేది. ఆ చెట్టుకింద చిన్న పూరిగుడిసె. ఆ గుడిసెలో ఒక అవ్వ ఉండేది. ఆ అవ్వ గవ్వలు అమ్ముకుంటూ జీవిస్తూండేది. ఒకరోజు సాయంత్రం పెద్ద వాన కురుస్తున్నది. బాగా తడిసిన ఒక కుర్రవాడు గుర్రంమీద వచ్చి మర్రిచెట్టుకింద ఆగాడు. అవ్వ జాలిపడి అతన్ని లోపలికి రమ్మని పిలిచింది. గుర్రాన్ని చెట్టుకు కట్టి కుర్రవాడు ఇంటి లోపలికి వచ్చాడు. వాన తగ్గలేదు.

అవ్వ కుర్రవాడికి బువ్వపెట్టింది. ఆకలితో ఉండడంవల్ల కాదనలేక తిన్నాడు. చాప ఇచ్చి కుర్రవాణ్ణి పడుకోమంది. "అవ్వా! నువ్వు తిన్నావా బువ్వ?" అని అడిగాడు. అవ్వ మాటలాడలేదు. అవ్వ వండుకొన్న బువ్వ తినకుండా తనకు పెట్టిందన్న విషయం అర్థమై కుర్రవాడు బాధపడ్డాడు. తెల్లవారింది. వాన తగ్గింది. కుర్రవాడు బయలుదేరుతూ, "అవ్వా! ఈ రవ్వల హారం ఉంచుకో, నీ కష్టాలు తీరుతాయి" అని ఇచ్చాడు. అవ్వ చిరునవ్వు నవ్వి, "నాయనా! ఆ రవ్వల హారాన్ని నేనేం చేసుకుంటాను? రేపో మాపో రాలిపోయేదాన్ని," అంది. ఆ మాటకు కుర్రవాడు: "అవ్వా! నువ్వు మా ఇంటికి రా. నాతోనే ఉందువుగాని," అన్నాడు. అప్పుడు అవ్వ, "నాయనా! నేను ఎక్కడికీ రాను. ఈ దారిన పోయేవారికి సేవచేయడంలోనే నాకు తృప్తి ఉంది," అంది. ఆ కుర్రవాడిమీద ఆమెకు



అభిమానం కలిగింది. తన దగ్గరున్న ఒక ఉంగరాన్ని చూపెట్టింది. "నాయనా! ఈ ఉంగరం మా పూర్వీకులకు ఓ మహర్షి ఇచ్చారట. ఇది నీవంటివాళ్ళ దగ్గర ఉంటే చాలా మంచిది. ఇది రెండు కోర్కెలను తీరుస్తుంది. దీన్ని స్వార్థానికి ఉపయోగించకు. అంటూ ఉంగరాన్ని కుర్రవాడి చేతిలో పెట్టింది. దాన్ని తీసుకొని ఆ కుర్రవాడు తన ఊరికి వెళ్ళిపోయాడు. ఆ కుర్రవాడు ఎవరో కాదు! ఆ దేశపు రాజకుమారుడు.



కొంతకాలం గడిచింది. ఒక వారం రోజులపాటు కుండపోతగా వర్షం కురిసింది. చెరువులు తెగిపోయాయి. నదులు పొంగాయి. పండిన పంటచేలు కొట్టుకుపోయాయి. ఆ సంవత్సరం కరవు వచ్చింది.ఆకలితో ప్రజలు చచ్చిపోతున్నారు.రాజకుమారుడికి, అవ్వ ఇచ్చిన 'ఉంగరం' విషయం గుర్తుకువచ్చింది. దాన్ని తీసుకొన్నాడు.

"ఉంగరమా! నా బంగారు తల్లీ! ఈ దేశ ప్రజలకందరికీ ఒక ఏడాదికి సరిపడే ఆహారధాన్యాలు ఇయ్యమ్మా!", అని కోరాడు. వెంటనే దేశంలో అందరికీ ఒక సంవత్సరానికి సరిపడేటన్ని గింజల మూటలు రాజధానిలో ప్రత్యక్షమయాయి. రాజకుమారుడు వాటిని ప్రజలకు పంచిపెట్టాడు. అందరూ రాజకుమారుణ్ణి పొగిడారు.

కొన్నాళ్ళ తరవాత, రాజకుమారుడికి అవ్వను చూడాలని అనిపించింది. మర్రిచెట్టుదగ్గరకి వెళ్ళాడు. తనకు బువ్వపెట్టిన అవ్వ లేదు. అవ్వకోసం విచారించాడు. అవ్వ చనిపోయిందని తెలుసుకున్నాడు. రాజకుమారుడు బాధతో ఇంటికి వచ్చాడు. ఆ రాత్రి మేడమీద పడుకున్నాడు. ఆకాశంలో చంద్రుడు కనిపించాడు. రాజకుమారుడికి మెరుపులాంటి ఆలోచన వచ్చింది. వెంటనే ఉంగరంతీసి, "ఓ ఉంగరమా! ఆ అవ్వ రూపం నాకు చంద్రబింబంలో కనిపించేలా చెయ్యి; అందులో ఎప్పటికీ నిలిచిపోయేలా చెయ్యి!" అని వరం కోరాడు. అప్పటినుంచి అవ్వ చంద్రుడిలో కనిపిస్తూ ఉందిగదా మనకు!

© SCERT not to be republished



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి




(అ) పాఠంలో ఉన్న చిత్రాన్ని గురించి మాట్లాడండి.

(ఆ) ఈ కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

(ఇ) "కరవు" అంటే ఏమిటి? కరవు ఎందుకు వస్తుంది? కరవు వచ్చినప్పుడు ఏం జరుగుతుంది?

(ఈ) కథలలో కుర్రవాడు గుర్రంమీద వెళ్లాడు కదా! మరి నేటి రోజుల్లో వేటిని ఉపయోగిస్తున్నాము?

(ఉ) కింది బొమ్మలు చూడండి. వాటిని గురించి మాట్లాడండి.



గొర్రె




మర్రిచెట్టు




గుర్రం



అవ్వ




పువ్వు



దువ్వెన



బస్సు



ధనుస్సు



శిరస్సు

© SCERT not to be republished

## II చదవండి



**(అ) కింది పదాలను చదవండి.**

| | | | | |
|---|---|---|---|---|
| కర్ర | జీలకర్ర | అవ్వ | లెస్స | వయస్సు |
| బుర్ర | చెట్టుతొర్ర | బువ్వ | బస్సు | యశస్సు |
| తొర్ర | కర్రె ఆవు | గవ్వ | లస్సీ | సరస్సు |
| కర్రి | బుర్రిపాలెం | జువ్వ | అస్సాం | శిరస్సు |
| జెర్రి | బుర్రమీసం | జువ్వి | బుస్సీ | మనస్సు |
| మర్రి | మర్రినీడ | గువ్వలు | కస్సుబుస్సులు | ధనుస్సు |

**(ఆ) కింది వాక్యాలను చదవండి.**

మర్రిచెట్టు నీడలోన గొర్రె ఉన్నది.

జెర్రి తొర్రలోనుంచి పాకుతూ వచ్చింది.

అవ్వ రవ్వలడ్డు తెచ్చింది.

మామయ్య గవ్వల దండ కొన్నాడు.

బాబాయి లస్సీ తాగాడు.

**(ఇ) పాఠంలోని ్ర, ్వ, ్స ఒత్తున్న అక్షరాలు గల పదాలను గుర్తించి గీత గీయండి. అలాంటివి మరికొన్ని చెప్పండి.**

**(ఈ) కింది పదాలలో గీత గీసిన అక్షరానికి '్ర' ఒత్తు చేర్చి చదవండి, రాయండి.**

చితం –

చరిత –

కమం –

మాత –

దోహం –

రాతి –

© SCERT not to be republished

(ఉ) కింది పదాలలో గీత గీసిన అక్షరానికి ' ్వ ' ఒత్తు చేర్చి చదవండి, రాయండి.

సామి –

ఈశరుడు –

ఆహానం –

పరతం –

జరం –

(ఊ) కింది పదాలలో గీత గీసిన అక్షరానికి ' ్స ' ఒత్తు చేర్చి చదవండి, రాయండి.

జలా –

అపర –

ప్రోతాహం –

ఉతవం –

ఉతాహం –

(ఎ) కింది పదాలలో కింద గీత గీసిన అక్షరాల తేడాను గమనిస్తూ చదవండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| దాక్ష | – ద్రాక్ష | దారం | – ద్వారం | నరు | – | నర్సు |
| చైతం | – చైత్రం | విశం | – విశ్వం | ఉతవం | – | ఉత్సవం |
| యంతం | – యంత్రం | సాతి | – స్వాతి | పరు | – | పర్సు |

(ఏ) కింది వాక్యాలు చదవండి. పాఠం ఆధారంగా ఇవి ఎవరు ఎవరితో అన్నారో చెప్పండి. రాయండి.

1) నా బంగారు తల్లీ!

______________________

2) నేను ఎక్కడికీ రాను.

______________________

3) మా ఇంటికి రా!

______________________

4) ఓ మహర్షి ఇచ్చాడు.

______________________

5) ఎప్పటికీ నిలిచిపోయేలా చేయి.

______________________

© SCERT not to be republished

## III రాయండి



**(అ) కింది గుణింతాలను చదవండి. వాటికి ఒత్తులు చేర్చి రాయండి.**

( ర – ్ర, వ – ్వ, స – ్న )

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ర | రా | రి | రీ | రు | రూ | రె | రే | రై | రొ | రో | రౌ | రం |
| ్రర | ్రరా | ్రరి | ్రరీ | ్రరూ | | | | | | | | |

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| వ | వా | వి | వీ | వు | వూ | వె | వే | వై | వొ | వో | వౌ | వం |
| వ్వ | వ్వా | వ్వి | వ్వీ | | | | | | | | | |

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| స | సా | సి | సీ | సు | సూ | సె | సే | సై | సొ | సో | సౌ | సం |
| స్న | స్నా | స్ని | స్నీ | | | | | | | | | |

**(ఆ) కింది పదాలకు '్ర , ్వ, ్న' చేర్చి రాస్తూ చదవండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| మరితౌర | – | బువ | – | లెస | – |
| జెరి | – | జువి | – | బసు | – |
| జీలకర | – | గువలు | – | అసాం | – |
| గొరె | – | గవ | – | మనసు | – |
| కరి ఆవు | – | రవలు | – | యశసు | – |

**(ఇ) '్ర , ్వ, ్న' ఒత్తులు ఉన్న అక్షరాలు గల పదాలు రాయండి.**

**(ఈ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. చందమామ ఎలా ఉంటాడు?

_______________________________________________

2. అవ్వ కుర్రవాడికి ఏం సహాయం చేసింది?

_______________________________________________

3. ఈ పాఠానికి ఇంకే పేరు పెట్టవచ్చు? ఎందుకు?

_______________________________________________

© SCERT not to be republished

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) అవ్వ బొమ్మ గీయండి. అవ్వ గురించి రాయండి.

(ఆ) పాఠం ఆధారంగా అవ్వకూ కుర్రవాడికీ మధ్య జరిగిన మాటలను నాటకీకరణ చేయండి.

© SCERT not to be republished

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) '్ర, ్వ, ్న' వచ్చే బొమ్మలు సేకరించండి. చార్టులో అతికించండి. ప్రదర్శించండి. వాటిని ఇతర భాషల్లో ఏమంటారో రాయండి.

ఉదా: దువ్వెన, బస్సు, గుర్రం....



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పాఠంలో ఉన్న చిత్రాన్ని గురించి మాట్లాడగలను. కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠంలోని కథను ధారాళంగా చదవగలను. గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | ్ర ్వ, ్న ఒత్తులు గల అక్షరాలున్న పదాలను, వాక్యాలను చదవగలను. రాయగలను. | ఔను / కాదు |
| 4. | ్ర ్వ, ్న ఒత్తులు గల అక్షరాలున్న పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | బస్సు బొమ్మ గీసి దాన్ని గురించి రాయగలను నా బస్సు ప్రయాణ అనుభవాలను చెప్పగలను. | ఔను / కాదు |

# ఋతువులు






చైత్ర, వైశాఖ మాసాల్లో
వసంత ఋతువు వస్తుంది
లేత చిగుళ్లతో చెట్లను నింపుతూ
మనసు పరవశింపజేస్తుంది.




జ్యేష్ఠ, ఆషాఢమాసాల్లో
గ్రీష్మ ఋతువు వస్తుంది
ఎర్రని సూర్యుని వేడిమితో
భగభగ మంటలు రేపుతుంది.




శ్రావణ, భాద్రపదమాసాల్లో
వర్ష ఋతువు వస్తుంది
వానజల్లులు కురిపిస్తూ
చెరువులను నింపేస్తుంది.



ఆశ్వయుజ, కార్తికమాసాల్లో
శరదృతువు వస్తుంది
చల్లని వెన్నెల కాంతులనిస్తూ
మెల్లగ చలిని తెస్తుంది.



మార్గశిర, పుష్య మాసాల్లో
హేమంత ఋతువు వస్తుంది
మంచుబిందువులను కురిపిస్తూ
గజగజమని వణికిస్తుంది.



మాఘ, ఫాల్గుణ మాసాల్లో
శిశిర ఋతువు వస్తుంది
పండుటాకులను రాల్చేస్తూ
వసంత ఋతువును పిలుస్తుంది

© SCERT not to be republished

యూనిట్ 4

# 17. హైదరాబాద్

సుజాత : పవన్! ఏ ఊరు వెళ్ళావ్?

పవన్ : హైదరాబాద్ వెళ్లాను.

సుజాత : ఎవరెవరు వెళ్ళారు?

పవన్ : మా అమ్మా, నాన్నా, నేనూ వెళ్ళాం.

సుజాత : అట్లాగా! హైదరాబాదులో ఏం చూశావు మరి?

పవన్ : చాలా చూశాం. మొదటిరోజున జూపార్క్ చూశాం. జూలో ఎన్నో జంతువులు, పక్షులు ఉన్నాయి. సింహాలు, పులులు, ఖడ్గమృగాలు, ఏనుగులు, జిరాఫీలు, కోతులు, జింకలు, తాబేళ్ళు, మొసళ్ళు, నెమళ్ళు, చిలుకలు చూశాం. జిరాఫీ మెడ ఎంతో పొడుగ్గా ఉంటుంది తెలుసా! అడవి దున్నలేమో చాలా బలంగా ఉన్నాయి.

సుజాత : జూ అంటే జంతుప్రదర్శనశాల కదా! అన్ని రకాల జంతువులూ ఉంటాయా మరి?


సాలార్‌జంగ్ మ్యూజియం

పవన్ : ఔను! హైదరాబాదులో పురావస్తు ప్రదర్శనశాల ఉంది. "సాలార్‌జంగ్ మ్యూజియం" కూడా ఉంది. సాలార్‌జంగ్ మ్యూజియంలో ఎన్నో శిల్పాలు, చిత్రాలు, బొమ్మలు ఉన్నాయి. మన పూర్వులు ఉపయోగించిన కత్తులు, తుపాకులు మొదలైన ఆయుధాలు ఉన్నాయి. రాజులు వాడిన కుర్చీలు, బల్లలు కూడా ఉన్నాయి.

సుజాత : పవన్! సాలార్‌జంగ్ మ్యూజియంలో నీకు బాగా నచ్చిన వస్తువేమిటి?

పవన్ : గంటలు కొట్టే గడియారం. ఈ గడియారంలో ఒక తలుపు ఉంది. ప్రతి గంటకూ ఒక మనిషి బొమ్మ తలుపు తెరుచుకొని బయటకు వస్తుంది. గంటలు కొట్టి మళ్ళీ లోపలికి వెళుతుంది.

సుజాత : విచిత్రంగా ఉంది. ఇంకా ఏం చూశారు?

SCERT republished



హుస్సేన్ సాగర్

పవన్ : హుస్సేన్ సాగర్‌కి వెళ్ళాం. హుస్సేన్ సాగర్‌లో పెద్ద బుద్ధవిగ్రహం ఉంది.

సుజాత : అలాగా! ఇంకా ఏమిటి?

పవన్ : హుస్సేన్ సాగర్ పక్కనే లుంబినీ పార్కు ఉంది. సచివాలయం, తెలుగుతల్లి విగ్రహం, బిర్లా వారి వెంకటేశ్వర స్వామి మందిరం, రవీంద్ర భారతి, అసెంబ్లీ హాలు, పబ్లిక్ గార్డెన్స్ అన్నీ దగ్గర దగ్గరగానే ఉన్నాయి.



బిర్లా మందిరం

సుజాత : అవన్నీ చూశావా! చార్మినార్ భలే బాగుంటుందట కదూ!

పవన్ : ఔను. చార్మినార్ నాలుగు రోడ్లమధ్య కూడలిలో ఉంది. దానికి నాలుగు గోపురాలు ఉన్నాయి. పక్కనే మక్కా మసీదు ఉంది. వీటిని నాలుగు వందల సంవత్సరాల కిందట కట్టారట. చివరి రోజున గోల్కొండ కోట కూడా చూశాం. అందులో రామదాసు చెరసాల ఉంది. కోటలో కింద ద్వారం ముందర చప్పట్లు కొడితే ఆ శబ్దం దూరంగా కొండమీది భవనంలో వినిపిస్తుంది. కోటలో భవనాలు చాలావరకు శిథిలమైపోయాయి. నాకు చాలా బాధ కలిగింది.



మక్కా మసీదు

సుజాత : నిజమే! బాధ కలగదా మరి! నువ్వు హైదరాబాదును గురించి చెపుతూఉంటే నాకు కూడా చూడాలనిపిస్తూంది. మా నాన్నగారిని హైదరాబాదు తీసుకువెళ్ళమని అడుగుతాను.

పవన్ : ఔను, హైదరాబాదు తప్పకుండా చూడవలసిన నగరమే.

© SCERT not to be republished



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి



(అ) పాఠం చిత్రంలో ఏమేమి ఉన్నాయి? వాటిని గురించి మాట్లాడండి.

(ఆ) మీ రెప్పుడైనా ఊరికి / జాతరకు వెళ్లారా? అక్కడ ఏమేమి చూశారో చెప్పండి?

(ఇ) హైదరాబాదులో పవన్ చూసిన విశేషాలు చెప్పండి.

(ఈ) ఈ పాఠంలో పవన్ ఏ ఏ జంతువులను, పక్షులను చూశాడో చెప్పండి. వాటిని గురించి తెలపండి.

(ఉ) గంటలు కొట్టే గడియారాన్ని గురించి చెప్పండి.

### II చదవండి



(అ) హుస్సేన్ సాగర్, చార్మినార్, ఇలా ' ్ ' (పొల్లు) ఉన్న మరికొన్ని అక్షరాలు గల పదాలు పాఠంలో ఉన్నాయి. వాటిని గుర్తించి చెప్పండి. వాటి కింద గీతలు గీయండి.

(ఆ) కింది పదాలను పాఠంలో గుర్తించి అవి ఉన్న వాక్యాలు చదవండి.

ప్రదర్శనశాల  మనిషి  బొమ్మ  చెరసాల  జూపార్కు  భవనాలు

(ఇ) కింది పదాలలోని అక్షరాలు తారుమారు అయ్యాయి. పాఠం ఆధారంగా వాటిని సరిచేసి రాయండి.

ఉదా: రాబాహైదదు - హైదరాబాదు

1) నార్మిచారు - ________________

2) బిలుంపార్కునీ - ________________

3) డియారంగ - ________________

4) తవానుహశాదు - ________________

5) బంక్ట్యాండ్ - ________________

(ఈ) పాఠం చదివి, కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) పవన్ మొదటి రోజున ఏమేమి చూశాడు?

________________________________________

________________________________________

________________________________________

________________________________________

© SCERT not to be republished

2) గోల్కొండ కోటలో ఉన్న ప్రత్యేకత ఏమి?



______________________________

______________________________

______________________________

3) హైదరాబాదులో చూడదగిన ప్రదేశాలను రాయండి.

______________________________

______________________________


______________________________

## III రాయండి





**(అ) కింది ఆధారాలతో వాక్యాలు రాయండి.**




ఉదా: హైదరాబాద్‌లో చార్మినార్ ఉంది.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

© SCERT not to be republished

(అ) మీరు చూసిన ఏదయినా ఒక ఊరిని గురించి, అక్కడి విశేషాలను గురించి సొంతమాటల్లో రాయండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## IV పదజాలాభివృద్ధి

(అ) పాఠంలో ఉన్నవీ, మీకు తెలిసినవీ 3, 4, 5, 6 అక్షరాలున్న పదాలను పట్టికలో రాయండి.

| | వ. సం. | మూడక్షరాలవి | నాలుగక్షరాలవి | ఐదక్షరాలవి | ఆరక్షరాలవి |
|---|---|---|---|---|---|
| ఉదా: | 1 | జిరాఫీ | గడియారం | రుద్రమదేవి | శాతవాహనుడు |
| | 2 | | | | |
| | 3 | | | | |
| | 4 | | | | |
| | 5 | | | | |
| | 6 | | | | |
| | 7 | | | | |
| | 8 | | | | |

(ఆ) కింది పదాలలో, సంబంధంలేనివాటికి "◯" చుట్టండి.


| | | | |
|---|---|---|---|
| ఉదా: 1) కుర్చీలు | బల్లలు | మేజాలు | (చిలుకలు) |
| 2) జింకలు | ఆవులు | పుస్తకాలు | పులులు |
| 3) కాకి | గద్ద | కోడి | కుక్క |
| 4) హుస్సేన్ సాగర్ | హైదరాబాదు | చిత్తూరు | చార్మినార్ |
| 5) పెన్ను | పెన్సిలు | గడియారం | బలపం |

© SCERT not to be republished

**(ఇ) పాఠంలో చదివినవాటిని, మీకు తెలిసినవాటిని కింది పట్టికలో రాయండి.**

| | పక్షులు | జంతువులు | వస్తువులు |
|---|---|---|---|
| ఉదా: | చిలుకలు | జింకలు | బొమ్మలు |
| | ____________ | ____________ | ____________ |
| | ____________ | ____________ | ____________ |
| | ____________ | ____________ | ____________ |
| | ____________ | ____________ | ____________ |
| | ____________ | ____________ | ____________ |

## V భాషను గురించి తెలుసుకుందాం



**(అ) కింది వాక్యాలు చదవండి.**

- జయ మెదక్ వెళ్ళింది.
- భారతం ప్రాచీన గ్రంథం.
- బస్సు విశాఖపట్నం వెళ్ళింది.
- చెట్టు ఎవరు ఎక్కారు?
- పిల్లి పాలు తాగింది.

గీత గీసి ఉన్న పదాలను చదవండి. పేర్లను తెలియజేసే పదాలను **'నామవాచకాలు'** అంటారు. ఇలా పేర్లను తెలిపే మరికొన్ని పదాలను రాయండి.

ఉదా: విజయ ____________ ____________

____________ ____________ ____________

**(ఆ) పాఠంలోఉన్న నామవాచకాలను గుర్తించి రాయండి.**

____________ ____________ ____________ ____________

____________ ____________ ____________ ____________

© SCERT not to be republished

## VI సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) పాఠంలోని సుజాత, పవన్‌ల లాగ సంభాషించండి. నాటకీకరణ చేయండి.

(ఆ) చార్మినార్ బొమ్మను గీయండి. రంగులు వేయండి. దాన్ని గురించి రాయండి.

## VII ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) మీ జిల్లాలోని చూడదగిన స్థలాలను గురించి కింది పట్టికలో నమోదు చేయండి. తరగతిలో ప్రదర్శించండి.

| ఊరి పేరు | చూడదగిన స్థలం, అంశాలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |

© SCERT not to be republished



### నేనివి చేయగలనా?



1. పాఠంలో ఉన్న చిత్రాన్ని గురించి మాట్లాడగలను. పాఠం సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలను. ఔను / కాదు
2. సంభాషణలను ధారాళంగా చదవగలను. ప్రశ్నలకు జవాబులు రాయగలను. ఔను / కాదు
3. ఆధారాలు ఇస్తే వాక్యాలు రాయగలను. ఇచ్చిన అంశంపై సొంతమాటల్లో రాయగలను. ఔను / కాదు
4. పాఠం ఆధారంగా నాటకీకరణ చేయగలను. చార్మినార్ బొమ్మగీసి దాన్ని గురించి రాయగలను. ఔను / కాదు

# పిసినారి వర్తకుడు - రైతు



ఒక ఊళ్ళో రాజయ్య అనే ఒక వర్తకుడు ఉండేవాడు. అతను చాలా పిసినారివాడు. అతను ఒక సారి వరహాలతో నిండిన తన సంచిని పోగొట్టుకున్నాడు. చాలా బాధపడ్డాడు. తిన్నది ఏదీ రుచించేది కాదు. పడుకొంటే నిద్రపట్టేది కాదు. ఏ పనిలో ఉన్నా అదే గుర్తుకువచ్చేది. చివరకు ఒక నిర్ణయానికి వచ్చి సర్పంచిగారికి తన బాధ చెప్పుకొన్నారు. అప్పుడు "రాజయ్యగారి వరహాల సంచిని తెచ్చి ఇచ్చినవారికి పది వరహాలు బహుమతిగా ఇస్తారొహోయ్!" అని సర్పంచిగారు చాటింపు వేయించారు.

కొంతకాలం తరవాత ఒక రైతు, తనకు వరహాల సంచి దొరికిందని చెప్పి రాజయ్యకు తెచ్చి ఇచ్చాడు. వర్తకుడు సంచి విప్పి వరహాలను లెక్కపెట్టాడు. అందులో ఉన్న వంద వరహాల లెక్క సరిగా ఉంది. "ఓహో! ఎలాగూ పది వరహాలు బహుమతిగా ఇస్తానని ముందుగానే సంచిలోంచి తీసుకున్నావా?" అని రాజయ్య రైతుతో అన్నాడు. అందుకు రైతు కంగారుపడుతూ, "లేదు... లేదు... అసలు నేను సంచి విప్పలేదు. నాకు ఎలా దొరికిందో అలాగే తీసుకొని వచ్చాను," అన్నాడు. కాని షావుకారు రైతుమాటలు నమ్మలేదు. దీన్ని గురించి ఇద్దరూ చాలాసేపు వాదులాడారు. చివరికి ఇద్దరూ కలిసి రాజు గారి దగ్గరికి వెళ్లారు. జరిగిన విషయం చెప్పారు.

రాజు ఇద్దరి వాదననూ విన్నాడు. సంచిని తెప్పించారు. సంచి మూతి విప్పి వరహాలను కిందపోసి ఇద్దరినీ లెక్కపెట్టమన్నాడు. ఇద్దరూ లెక్కించారు. వంద వరహాలూ ఉన్నాయి. రాజయ్యతో రాజు ఇలా అన్నాడు. "నీ సంచిలో నూటపది వరహాలు ఉన్నాయన్నావు, కాని ఇందులో నూరు వరహాలే ఉన్నాయి. కాబట్టి ఇది నీ సంచీ కాదు. నీ సంచి కోసం మళ్ళీ చాటింపువేయిద్దాం!" అని చెప్పి రైతు చేతిలో ఆ సంచీ పెట్టి అతన్ని తీసుకుపొమ్మన్నాడు. రాజయ్య కంగుతిన్నాడు. బాధను మింగలేకా, కక్కలేకా తల వేలాడేసుకొని ఇంటిమొహం పట్టాడు.

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

# యూనిట్ 4 — 18. సుభాషితాలు

1. అనగ ననగ రాగ మతిశయిల్లుచునుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినుర వేమ!



**భావం :** రాగాన్ని పాడగా పాడగా అది వినడానికి ఇంపుగా ఉంటుంది. నములుతూ నములుతూ ఉంటే వేపాకు తియ్యగా అవుతూ ఉంటుంది. అలాగే సాధనచేస్తూ ఉంటే పనులను సులభంగా చేయవచ్చు.

2. అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు జల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినుర వేమ!



**భావం :** కంచుతో చేసినది చప్పుడయినట్లుగా బంగారంతో చేసినది చప్పుడు కాదు. అలాగే తెలివి తక్కువగా ఉన్నవాడు డాంబికాలు పలుకుతాడు. మంచివాడు మెల్లగా శాంతంగా మాట్లాడతాడు.

3. వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగపడక వివరింపదగున్
కని కల్ల నిజము తెలిసిన
మనుజుడెపో నీతిపరుడు మహిలో సుమతీ!



**భావం :** ఎవరు ఏమి చెప్పినా వినాలి. విన్న వెంటనే తొందర పడకుండా బాగా ఆలోచించాలి. అలా ఆలోచించి నిజానిజాలను తెలుసుకున్నవాడే తెలివయినవాడు.

4. తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ!



© SCERT not to be republished

**భావం :** ఎవరికయినా కోపముంటే అది అతన్ని పగవాడిలాగ నొప్పిస్తుంది. శాంతమే అతన్ని రక్షిస్తుంది. అతనికున్న జాలి అతనికి బంధువులాగ సహాయపడుతుంది. అతని ఆనందమే అతనికి స్వర్గంలాంటిది. అతని దుఃఖమే అతనికి నరకమవుతుంది.

5. బ్రతికినన్నినాళ్లు ఫలములిచ్చుటె కాదు
చచ్చి కూడ చీల్చి ఇచ్చు తనువు
త్యాగభావమునకు తరువులే గురువులు
లలిత సుగుణజాల తెలుగుబాల.



**భావం :** చెట్టు ప్రాణంతో ఉన్నప్పుడు పండ్లను ఇస్తుంది. ప్రాణం పోయిన తరవాత కూడా కొయ్యగా మనం ఉపయోగించుకోడానికి అది తన శరీరాన్ని చీల్చి ఇస్తుంది. త్యాగం విషయంలో చెట్లు గురువులవంటివి.

6. దొరలు దోచలేరు దొంగ లెత్తుకపోరు
భ్రాతృజనము వచ్చి పంచుకోరు
విశ్వవర్ధనంబు విద్యాధనంబురా
లలిత సుగుణజాల తెలుగుబాల.



**భావం :** విద్య అనే సంపదను దొరలు దోచుకోలేరు; దొంగలు దొంగిలించలేరు. అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు వచ్చి దాన్ని పంచుకోరు. ప్రపంచాన్ని అభివృద్ధి చేసేది విద్య మాత్రమే!

7. ఎంత చదువు చదివి ఏ దేశమేగినా
భరత బిడ్డ వనుచు మరువకెపుడు
నిలుపవలయునయ్య నీ దేశకీర్తిని
భవ్య సుగుణశీల! భరత బాల!!



**భావం :** నువ్వు ఎంత పెద్ద చదువు చదివి, ఏ దేశానికి వెళ్ళినా, భారతీయుడివి అనే విషయాన్ని ఎప్పుడూ మరిచిపోవద్దు. నీ దేశం కీర్తిని నువ్వు నిలబెట్టాలి.

8. ఒక్క మాతృభాష చక్కగా నేర్చిన
ఇతర భాషలన్ని ఇటులెవచ్చు
భాషలన్ని నేర్చి భాసిల్లవలయురా!
భవ్య సుగుణశీల! భరత బాల!!



**భావం :** మాతృభాషను చక్కగా నేర్చుకున్నప్పుడే ఇతర భాషలన్నీ సులభంగా నేర్చుకోవచ్చు. భరతబాలా! అన్నీ భాషలు నేర్చుకొని వెలుగొందాలి.

© SCERT not to be republished



## ఇవి చేయండి



### I వినండి - మాట్లాడండి



(అ) పాఠంలోని పద్యాలను రాగంతో పాడండి.

(ఆ) సాధన చేయడంవల్ల ఉపయోగమేమిటి? మీరు ఏవేవి సాధన చేస్తారు?

(ఇ) మంచివాడి మాట చల్లగా ఉంటుంది అంటారు కదా? మీరెలా మాట్లాడతారు?

(ఈ) చెట్లవల్ల మనకు ఉపయోగాలేమిటి?

(ఉ) మాతృభాష గొప్పదని ఎందుకు అంటున్నాం?

### II చదవండి



అ) పద్యాలను ధారాళంగా చదవండి.

ఆ) కింది పద్యాల భావాలకు సరిపోయే పద్యపాదాలను రాయండి. గుర్తించండి.

1. తినగా తినగా వేపాకు తియ్యగా ఉంటుంది.

______________________________________________

______________________________________________

2. మంచివాడి మాట చల్లగా ఉంటుంది.

______________________________________________

______________________________________________

3. ఇతరులు చెప్పిన మాటలను వినీ వినగానే ఒక నిర్ణయానికి రాగూడదు.

______________________________________________

______________________________________________

4. ఎవరి శాంతగుణం వారికి రక్షగా నిలుస్తుంది.

______________________________________________

______________________________________________

5. చెట్లు, త్యాగభావాన్ని పెంపొందించే గురువులవంటివి.

______________________________________________

______________________________________________

6. దొరలు దోచుకోలేరు. దొంగలు ఎత్తుకువెళ్ళలేరు.

______________________________________________

______________________________________________

©SCERT not to be republished

**(ఇ) కింది పద్యపాదాలను సరైన వరసలో రాయండి.**

1. కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
అల్పు డెపుడు పల్కు నాడంబరముగాను
విశ్వదాభిరామ వినుర వేమ!
సజ్జనుండు పల్కు చల్లగాను

______________________________________________
______________________________________________
______________________________________________
______________________________________________

2. కని కల్ల నిజము తెలిసిన
వినినంతనె వేగపడక వివరింపదగున్
మనుజుడెపో నీతిపరుడు మహిలో సుమతీ!
వినదగునెవ్వరు చెప్పిన

______________________________________________
______________________________________________
______________________________________________
______________________________________________

© SCERT not to be republished

**(ఈ) కింది పదాలను చదవండి. ఆ పదాలున్న పద్యపాదాలను రాయండి.**

ఉదా: వేము : తినగ తినగ వేము తియ్యనుండు

1. కనకంబు : ______________________________
2. వేగపడక : ______________________________
3. నరకమంద్రు : ______________________________
4. తనువు : ______________________________
5. విశ్వవర్ధనంబు : ______________________________
6. కీర్తి : ______________________________


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

## III రాయండి



**(అ) కింది పద్యాలను పూరించండి.**

1. అనగ నగన రాగ

________________________________________

________________________________________

________________________________ వినురవేమ!

2. వినదగు నెవ్వరు

________________________________________

________________________________________

________________________________ మహిలో సుమతీ!

**(అ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. మీకు తెలిసిన ఆకుల రుచులను తెలపండి.

జ. ________________________________________

________________________________________

2. నెమ్మదిగా మాట్లాడటంవల్ల కలిగే ప్రయోజనం ఏమిటి?

జ. ________________________________________

________________________________________

3. కోపంవల్ల కలిగే నష్టాలు ఏవి?

జ. ________________________________________

________________________________________

4. విద్యవల్ల ఉపయోగాలను తెలపండి?

జ. ________________________________________

________________________________________


5. మాతృభాషవల్ల ఉపయోగాలు రాయండి.

జ. ________________________________________

________________________________________

© SCERT not to be republished

## IV పదజాలాభివృద్ధి



**(అ) కింది పదాల అర్థాలను తెలుసుకొని ఆ పదాలను సొంతవాక్యాలలో రాయండి.**

1. ఆడంబరం = గొప్పలు చెప్పుకొంటున్న విధంగా

ఉదా: రాజకుమార్ పెళ్లి ఆడంబరంగా జరిగింది.

2. కల్ల = అబద్ధం

జ. ________________________________

3. శత్రువు = విరోధి

జ. ________________________________

4. ఫలం = పండు

జ. ________________________________

5. దోచుకొను = బలవంతంగా తీసేసుకోవడం

జ. ________________________________

6. కీర్తి = పేరు, ప్రతిష్ఠ

జ. ________________________________

## VI సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) "సాధనమున పనులు సమకూరు ధరలోన" ఈ భావానికి తగిన కథను రాయండి.

(ఆ) కథను పొడిగించి రాయండి.

ఒక ఊరిలో గౌరి అనే పాప ఉంది. గౌరికి సైకిలు తొక్కాలని చాలా కోరిక ..........................................................

..........................................................

..........................................................

## VII ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) పద్యాలను సేకరించండి. చార్టులో రాయండి. వాటి అర్థాలు తెలుసుకొని ప్రదర్శించండి.

(ఆ) ఇతర భాషల్లోని పద్యాలను సేకరించండి. వాటి అర్థాలు తెలుసుకొని ప్రదర్శించండి.



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పద్యాలను రాగంతో పాడగలను. పద్యభావాలను చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పద్యాలను ధారాళంగా చదవగలను. సరైన క్రమంలో రాయగలను. | ఔను / కాదు |
| 3. | పద్యాలను చూడకుండా రాయగలను. ప్రశ్నలకు జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 4. | ఇచ్చిన పదాలు ఉపయోగించి సొంతవాక్యాలు రాయగలను. | ఔను / కాదు |
| 5. | పద్యభావానికి తగిన కథను రాయగలను. కథను పొడిగించి రాయగలను. | ఔను / కాదు |

© SCERT not to be republished

# సింహం - కుందేలు



ఒక అడవిలో సింహం, జింక, నక్క, కోతి, ఎలుగుబంటి, తోడేలు మొదలైన జంతువులు నివసిస్తూండేవి. వాటిలో సింహం తానే మృగరాజునని చెప్పుకొనేది. గర్వంతో కంటికి కనిపించిన జంతువులను పట్టి చంపి తినేది. దాంతో అడవిలోని జంతువులు క్రమంగా తగ్గిపోసాగాయి.

ఈ విషయాన్ని గమనించిన జంతువులన్నీ ఒకరోజున సమావేశమై ఇలా అనుకున్నాయి. "మనం సింహాన్ని ఎలాగూ ఎదిరించలేము. ప్రతి రోజూ ఒక జంతువును సింహానికి ఆహారంగా పంపితే, మనం కొంతకాలమైనా సుఖంగా బతకవచ్చు. సింహంతో ఒప్పందం చేసుకొందాం," అని అనుకున్నాయి. ఈ విషయం సింహానికి తెలిపాయి. సింహం అందుకు ఒప్పుకొన్నది. ఆనాటినుంచి రోజురోజుకూ ఒక్క జంతువు చొప్పున సింహానికి ఆహారంగా వెళుతున్నాయి.

ఒక రోజు కుందేలు వంతు వచ్చింది. కుందేలు తెలివిగలది. ఉపాయంతో సింహానికి గుణపాఠం చెప్పాలనుకుంది. అది సింహమున్న చోటికి వెళ్తూ, దారిలో ఒక బావిగట్టుమీద కూర్చొని ఆలోచించింది. అనుకోకుండా బావిలోకి చూసింది. బావినీటిలో తన ప్రతిబింబం కనిపించింది. వెంటనే దానికొక ఉపాయం తోచింది. సింహం దగ్గరికి ఆలస్యంగా వచ్చింది.

ఆలస్యంగా వచ్చిన కుందేలును చూసి, "ఎందుకయిందింత ఆలస్యం?" అని సింహం గర్జించింది. అందుకు కుందేలు నిదానంగా ఇలా అంది:

"ఓ మృగరాజా! నేను వచ్చేదారిలో మరో సింహం ఎదురైంది. ఈ అడవికి నేనే రాజును అని నన్ను చంపబోయింది. దాన్ని తప్పించుకొని వచ్చేసరికి ఆలస్యమైంది. నన్ను క్షమించండి," అని వేడుకొంది.

ఈ మాటలు విన్న సింహం కోపంతో, "ఆ సింహం ఎక్కడుందో నాకు చూపించు," అంది. కుందేలు సింహాన్ని బావి దగ్గరికి తీసుకొని వెళ్ళింది. ఆ బావిలోకి చూడమంది. సింహం బావిలోకి తొంగి చూసింది.

ఆ బావినీటిలో సింహానికి దాని ప్రతిబింబం కనిపించింది. దాన్ని చూసి అది మరో సింహం అనుకుంది. ఆవేశంతో దాన్ని చంపడానికి బావిలోకి దూకింది. సింహం పీడ విరగడైంది. కుందేలు తెలివికి జంతువులన్నీ సంతోషించాయి. కుందేలును మెచ్చుకున్నాయి.

© SCERT not to be republished

## పదాలు - అర్థాలు

**అ**

అతిశయిల్లు (క్రి.) = పెరుగుతూఉండటం

అధికం = ఎక్కువ

అద్భుతం = ఆశ్చర్యం కలిగించేది

అనంతరం = తర్వాత

అనర్గళంగా = ఎడతెరిపిలేకుండా, ఆగకుండా మాట్లాడడం

అనుభవించు (క్రి) = సొంతం చేసుకోడం

అపహరించు (క్రి) = దొంగిలించడం

అభినందించు (క్రి) = ఒక మంచిపని చేసినందుకు కాని, ఒక మంచి సందర్భంలో కాని మెచ్చుకోడం

అభిరాముడు = మనోహరమైనవాడు

అలజడి = మనస్సులో బాధ, కలత, గొడవ

అభిమానం = ప్రేమ, గౌరవం

అమాయికంగా = మోసం తెలియని విధంగా

అరయు(క్రి) = చూడడం, తెలుసుకోడం

అర్చన = పూజ

అర్భకుడు = బక్కపలచటివాడు, చేతకానివాడు, పిల్లవాడు

**ఆ**

ఆచరించు (క్రి) = అమలుచేయడం

ఆడంబరము = డంబం, బింకం

ఆర్తి = ఆతురత

ఆవేశం = కోపం, ఒళ్లు తెలియనికోపం

ఆహ్వానం = పిలుపు

**ఇ**

ఇల = భూమి

**ఉ**

ఉల్లాసంగా = సంతోషంగా

**ఊ**

ఊహ = ఆలోచన

**ఋ**

ఋణం = అప్పు

ఋషి = ముని

**ఏ**

ఏక = ఒకటి

ఏకరువు = నిలుపుదల లేకుండా చెప్పడం

ఏరువాక = తొలకరిలో పొలం పనులు మొదలుపెట్టడం

**ఒ**

ఒప్పందం = కట్టుబాటు, ఒడంబడిక

**ఔ**

ఔషధం = మందు

**క**

కంటకం = ముల్లు

కంపం = కదలిక, వణుకు

కజ్జికాయ = ఒకరకమైన తియ్యటి తినుబండారం

కఠోరం = కఠినం

కథానిక = చిన్నకథ

కనకము = బంగారం

కమఠం = తాబేలు

కర్తవ్యం = చేయాల్సినపని

కలప = కట్టె, కర్ర

కల్ల = అబద్ధం, అసత్యం

కలిసిమెలిసి = ఐకమత్యంతో

కుండపోత = కుండముంచినట్లుగా పెద్ద ధారగా పడుతూండటం

కుదురు = కదలకుండా ఉండటం, స్థిరత్వం, నిలకడ

కునుకు = చిన్నపాటి నిద్ర

కొంటెపనులు = చిలిపిపనులు

కొలను = చెరువు

కొలువు = ఉద్యోగం

కోవెల = గుడి

**ఖ**

ఖగం = పక్షి

ఖరం = గాడిద

ఖుషీ = సంతోషం

© SCERT not to be republished

**గ**

గరళం = చేదు, విషం

గళం = గొంతు

గార్దభం = గాడిద

గుట్టు = ఇతరులకు తెలియనీయకుండా మనసులోనే దాచుకొనేది

గొడుగు = ఛత్రి

గౌరవం = ఆదరం, అభిమానం, ప్రేమ

**ఘ**

ఘటం = కుండ

ఘనత = గొప్పతనం

ఘోరం = పెద్ద తప్పు

ఘీంకారం = ఏనుగు అరుపు

**చ**

చింత = మనసులో దిగులు, విచారం

చిందులు = గంతులు

చిచ్చు = అగ్గి, నిప్పు

చిటారున = చిట్టచివరన

చురుకు = చలాకీతనం, ఉత్సాహం, హుషారు

చూరు = ఇంటిపైకప్పు అంచు వెంబడి భాగం

చెరసాల = ఖైదు, జైలు

**జ**

జట = జడ

జటాధరుడు = శివుడు

జలం = నీరు

జవదాటు (క్రి) = మీరడం

జాలిపడి = దయతలచి

జౌళి = వస్త్రం

**ఝ**

ఝరి = నీటిఊట

ఝషం = చేప

**త**

తథ్యము = తప్పనిది, నిజం

తనువు = ఒళ్ళు, శరీరం

తరువు = చెట్టు

తేట = స్వచ్ఛమైన

తేరు = రథం

**ద**

దండ = హారం

దప్పిక = దాహం

దర్పణం = అద్దం

దుర్గుణం = చెడ్డగుణం

దుష్టుడు = చెడ్డవాడు

**ధ**

ధనువు = విల్లు

ధనుస్సు = విల్లు

ధర = భూమి

ధీరుడు = ధైర్యం కలవాడు

ధూపం = పూజా విధానంలో భాగంగా చేసే ఉపచారంలో అగరువత్తుల లేదా సాంబ్రాణి పొగ వేయడం

**న**

నగరము = పట్టణం

నచ్చు (క్రి) = ఇష్టం కలగడం

నమస్కారం = దండం

నవజీవనం = కొత్తజీవితం

నర్తన = నటించడం

నిర్బంధం = కట్టివేయడం

నిర్భయం = భయంలేకపోవడం

నిదానం = మెల్లన

నివాసస్థలం = ఉండేచోటు

నేస్తం = స్నేహం; స్నేహితుడు; స్నేహితురాలు

**ప**

పథం = తోవ, దారి, మార్గం

పరవశించు (క్రి) = మైమరచు

పట్టాభిషేకం = రాజును గద్దెపైన కూర్చోబెట్టే తంతు లేదా ఉత్సవం

ప్రజారంజకంగా = ప్రజలకు నచ్చేవిధంగా, ప్రజలకు సుఖం కలిగేట్లుగా

ప్రసాదించు (క్రి) = దయతో ఇయ్యడం

© SCERT not to be republished

పాన్పు = పడక
పిచ్చాపాటీ = కబుర్లు చెప్పుకోడం
పింఛం = నెమలిపురి
పిన్నలు = చిన్నవాళ్ళు
ప్రీతి = ఇష్టం, ప్రేమ
పూరిగుడిసె = గడ్డిపాక
పేడ = పెండ

**ఫ**

ఫలం = పండు

**బ**

బంక = జిగురు
బృందగానం = జట్టుగాపాడటం, కొందరు కలిసి పాడటం
బహుమానం = కానుక, ఇనాము
బువ్వ = అన్నం

**భ**

భవనం = ఇల్లు, మేడ
భాగ్యం = డబ్బు, ధనం, సంపద
భిన్నము = వివిధము, వేరువేరు
భూషణం = అలంకారం
భౌతికం = శారీరకం, శరీరసంబంధం

**మ**

మధురమైన = తియ్యనైన
మనుజుడు = మనిషి, మానవుడు
మనీష = తెలివి, ప్రజ్ఞ
మర్కటం = కోతి
మర్దన = రుద్దడం
మహి = భూమి
మహిమ = గొప్పతనం
మానసము = మనస్సు
మార్గం = తోవ, దారి
మిథునం = జంట, భార్యాభర్తలు
ముగింపు = చివర, పూర్తి
మేఖల = ఒడ్డాణం
మేఘం = మబ్బు
మోజు = ఇష్టం
మౌనము = మాట్లాడకుండా ఉండటం, ఖామోషీ

**య**

యశస్సు = కీర్తి
యాగం = యజ్ఞం
యాతన = కష్టం, ఇబ్బంది
యానం = ప్రయాణం

**ర**

రక్షణ = కాపాడటం
రాగము = అనురాగము, సంగీతరాగం
రాక్షసులు = దేవతల శత్రువులు, క్రూరులు

**ల**

లచ్చి = లక్ష్మి
లవణం = ఉప్పు, నమక్
లాలస = కోరిక
లెస్స = మంచి
లొట్టలు = చప్పరిస్తూ నాలికతో చేసే చప్పుళ్ళు

**వ**

వడి = వేగం
వధువు = పెళ్లికుమార్తె
వనవాసం = అడవిలో నివసించుట
వరహా = పూర్వకాలంలో వాడుకలో ఉన్న ఒక నాణెం
వర్ధనం = పెంచడం, వృద్ధి చేయడం; పెరగడం
వర్షం = వాన
వర్గీకరణ = వేరుచేయడం, రకాల వారీగా విడదీయడం
వానరులు = కోతులు
వారధి = వంతెన
వ్యాధి = రోగం
విచిత్రం = ఆశ్చర్యం
విచ్చిన = వికసించిన
విద్యాభ్యాసం = చదువునేర్చుకొనుట

© SCERT not to be republished

విశ్వద = ప్రపంచాన్ని ఇచ్చిన

విశ్వము = ప్రపంచం

వీథి = దారి

వేగపడక (క్రి) = తొందరపడక

వేము = వేపాకు, వేపచెట్టు, వేపచెట్టుకు సంబంధించినది

**శ**

శిథిలమైన = పాడైపోయిన

శిరస్సు = తల

శైలం = కొండ

శోకం = ఏడుపు, దుఃఖం

శౌర్యం = వీరత్వం, పరాక్రమం

**స**

సందడి = అల్లరి, గొడవ

సంబరం = సంతోషం

సంహరించు (క్రి) = చంపు

సజ్జనుడు = మంచివాడు

సమకూరు (క్రి) = లభించడం, దొరకడం

సమయస్ఫూర్తి = సమయానికి తగిన ఆలోచన (రావడం)

సమర్పణ = ఇచ్చుకోడం

సల్ది = చద్ది (అన్నం)

సహనం = ఓర్పు

సాగరం = సముద్రం

సాధన = విడవకుండాచేసే ప్రయత్నం

స్వార్థం = తన మేలు మాత్రమే చూసుకొనే గుణం

సుగుణం = మంచిగుణం

సుమతి = మంచిబుద్ధిగలవాడు

సురగంగ = దేవలోకపునదుల్లో ముఖ్యమయినది

సురలు = దేవతలు

స్వేచ్ఛ = తన మనసుకు తోచినది, తాను కోరినది; కోరినదిచేసే హక్కు లేదా అవకాశం

స్నేహితుడు = మిత్రుడు

సొగసు = అందం

**హ**

హఠాత్తుగా = అనుకోని విధంగా

హరివిల్లు = ఇంద్రధనుస్సు

హిమం = మంచు

**క్ష**

క్షమించు (క్రి) = మన్నించడం, తప్పుచేసిన వ్యక్తిని శిక్షించకుండా వదిలి వేయడం



© SCERT not to be republished